# అన్న క్యాంటీన్లలో క్వాలిటీ ఉండాలి : జిల్లా కలెక్టర్



కర్నూలు, జూలై 30, ప్రభాతవార్త : అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు.. బుధవారం స్థానిక పాత బస్ స్టాండ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడారు..ప్రతి రోజు భోజనం ఇక్కడే చేస్తారా? భోజనం ఏ విధంగా ఉంది? అని ఆరా తీశారు.. వారు స్పందిస్తూ ప్రతి రోజు ఇక్కడే భోజనం చేస్తామని, భోజనం నాణ్యతగా, రుచిగా ఉంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఎంతమంది భోజనం చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. అన్న క్యాంటీన్ లో మంచి భోజనం అందించడం తో పాటు శుభ్రత పాటించాలని, సకాలంలో భోజనం అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. బయట కింద కూర్చొని భోజనం చేస్తున్న వారి కొరకు టేబుల్ లను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. ఈసందర్భంగా కలెక్టర్ ముందుగా అన్న క్యాంటీన్ పరిసరాలలో పూలు అమ్ముకునే వారితో కూడా మాట్లాడారు.. పూలు ఎక్కడి నుంచి తీసుకొచ్చి అమ్ముతారు? ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తారా? భోజనం రుచి ఏ విధంగా ఉంది ? ఏమైనా పెన్షన్ వస్తుందా ? అని కలెక్టర్ వారిని ఆరా తీశారు.. వారు స్పందిస్తూ పూలు బెంగళూరు నుండి తీసుకొచ్చి అమ్ముతామని, ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తామని, భోజనం చాలా రుచిగా ఉంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అర్హత ఉండి పెన్షన్ ఎవరికైనా రాకపోతే వెంటనే దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. కలెక్టర్ పూల మార్కెట్ ను పరిశీలిస్తూ ఇక్కడ మొత్తం ఎన్ని షాప్ లు ఉన్నాయి? మున్సిపాలిటీ వారు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నారు? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. జిల్లా కలెక్టర్ వెంట కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులతో సమస్యలను పరిష్కరిస్తా..

ప్యాపిలి జూలై 30ప్రభాతవార్త: నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఊటకొండ, గోపాల నగరం, ఎన్. రంగాపురం, ప్యాపిలి పట్టణంలో బుధవారం సుపరి పరిపాలన ముందడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ సమస్యలున్నా నేనున్నానని కోట్ల ఘంటాపథంగా చెప్పారు. ముస్లింపై తమకు ఎనలేని గౌరవం ఉందని, వారు తమపై చూపించే ప్రేమానురాగాలు ఎన్నటికీ కోట్ల కుటుంబం ఎప్పటికీ మర్చిపోదని స్పష్టం చేశారు.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. యువత రాజకీయాల్లో ఉత్సాహంగా ఉండాలని , పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్త కష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిగణలోకి తీసుకుంటారని పేర్కొన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి పైపులు వేసి గ్రామాలలో ఇంటింటికి కొళాయిలు వేసి తాగునీటిని అందిస్తామని ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఇన్చార్జి ఎద్దులదొడ్డి ప్రభాకరరెడ్డి, మాజీ ఎంపీపీ తొప్పెల శ్రీనివాసులు,లక్ష్మీనారాయణ యాదవ్,మైనార్టీ నాయకులు ఖాజాపీర్, మాజీ ఎంపిటిసి రామ్మోహన్ యాదవ్, నడిగడ్డ నాగేంద్ర, గడ్డం అంకిరెడ్డి, వార్డు మెంబెర్ వెంకటేష్, ఎస్కే వలి, మాజీ ఎంపిటిసి చల్లా వీరా, ప్రిన్సిపాల్ మధు, కొంగనపల్లి మధు, చల్లా వీరనారాయణ, చల్లా అనుదీప్, అక్బర్ వలి, ముస్తఫా, మాలిక్ భాష, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# సంగమేశ్వరం - వీఆర్ఎస్పీ పికప్ ఆనకట్టకు.. సాగునీరు..!

- సంగమేశ్వరం నుంచి 21.05కి.మీ వీఆర్ఎస్పీ వరకు ప్రణాళిక సిద్ధం
- 170 క్యూసెక్కుల నీటితో 19వేల ఎకరాలకు సాగునీరు
- రూ.70కోట్లతో నిధుల మంజూరుకు అంచనాలు వేసిన ఇరిగేషన్ అధికారులు
- శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రాజెక్టు అభివృద్ధికి శ్రీకారం
- రైతన్నల శ్రేయోస్సు కోసం నిత్యం ప్రాజెక్టులు, చెరువుల అభివృద్ధి కోసం తోడ్పాటు
- ఎన్డిఏ ప్రభుత్వంలో ఆత్మకూరు మండలాని సశ్యశ్యామలం చేయడమే లక్ష్యం..



**నల్లమల అటవీ ప్రాంతంలో గిరిజన గూడెలతో పాటు రైతన్నలు సాగు చేస్తున్న పంట పొలాలకు ప్రాజెక్టుల నుంచి సాగునీరు అందేందుకు ఎలాంటి అవకాశం లేకుండా పోయింది. నెత్తిన కృష్ణమ్మ ఉన్న ఆత్మకూరు ప్రాంతానికి జలకళ కొరత వేదిస్తునే ఉంది. గత ప్రభుత్వాలలో మాజీ మంత్రి బుడ్డా వెంగళరెడ్డి హయంలో రైతన్నలకు వర్షం ద్వారా డ్యామ్‌ను నింపి సాగునీరు అందించేందుకు ఓ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. ఆ నిర్మాణానికి శివభాష్యం గౌడ్ తోడ్పాటు అందించారు. కేవలం వర్షాదారంతోనే సాగునీరు వస్తుంది. రాష్టంలో ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టును వర్షం లేకపోయిన సాగునీరు అందించాలనే ఆశయంతో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి తోడ్పాటుతో రూ.70కోట్ల నిధులు మంజూరు చేసేందుకు ఇరిగేషన్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి అవుతే ఎన్ని వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు స్థితి గతులు ఎలా ఉన్నాయి. రైతన్నలకు ఉపయోగాలు ఏమి కృష్ణనది నీటిని తీసుకోని వచ్చి రైతన్నల కలలు నిజం చేస్తారా అనే విషయంపై పాఠకులకు.. ప్రభాతవార్త ప్రత్యేక కథనం...**

ఆత్మకూరు, జూలై30, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కొట్టాలచెరువు సమీపం లోని అడవి మార్గంలో ముని మడుగు వాగుపై ఈ ప్రాజెక్టును నిర్మించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈప్రాజెక్టు వర్షం ద్వారనే రైతుకలు అరొకర సాగునీరు అందేది అయితే ప్రభుత్వాలు పాలకులు మారే కొద్ది ఎత్తిపోతాల పథకం ద్వారా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలనే కూటమి ప్రభుత్వం ఆశయానికి మరో అడుగు ముందుకు వేసిందని చెప్పవచ్చు. కృష్ణనది తీరంలోని ఎత్తిపోతాల పథకం నుంచి దాదాపు 21.5కి.మీ వరకు పైపులైన్లు నిర్మాణ పనులు చేపట్టేందుకు ఇరిగేషన్ అధికారులు అన్ని ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈప్రస్తుతం ప్రాజెక్టు ద్వారా 12వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన ప్రాజెక్టు కేవలం 10వేల ఎకరాలకు మాత్రమే



• వివరాలు 2లో

సాగునీటిని అందిస్తుంది. నందికొట్కూరు నియోజకవర్గంలోని కొత్తపల్లి మండల పరిధిలోని గువ్వలకుంట్ల, వీరాపురం, కొత్తపల్లి చెరువులతో పాటు ఆత్మకూరు...




## పాఠశాలలో నెలకొన్న.. తాగునీటి ఎద్దడి..!

- పంట పొలాల్లో కలుషిత నీటిని తాగి అనారోగ్యంపాలవుతున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు

హాలహర్వి, జూలై30, ప్రభాతవార్త; మండలంలోని నిట్రవట్టి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీటి ఎద్దడి ఏర్పడింది. గత వారం రోజులుగా తాగునీటి కోసం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో తాగునీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన కుళాయి పంపింగ్ మోటార్ చెడిపోవడంతో పాఠశాలలో తాగునీటి సమస్య ఏర్పడిందని విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాలలో తాగునీరు లేకపోవడంతో పంట పొలాల్లో కలుషితనీరు తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



## పల్లెసీమలలో.. బెల్ట్ షాపుల జోరు..!

- ఏరులై పారుతున్న నాటుసారా..
- అధికారుల నియంత్రణ నిల్
- బెల్ట్ షాపుల ఏర్పాటుకు డిపాజిట్లు



**మందుబాబులం మేము మందు బాబులం అనే సన్నివేశాలు సినిమా లలో కాదు పల్లెసీమలలో కనిపిస్తున్నాయి. నీటి సమస్య ఉన్న గ్రామాలు ఉన్నాయి కాని బెల్ట్ షాపులు లేని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు. గ్రామాలలో గుక్కెడు నీరు దొరకడం లేదు కాని మద్యం ఏరులై పారుతోంది. నేడు మద్యం షాపులకు పల్లెలు బెల్ట్ షాపు లకు కేరాఫ్ గా మారాయి. ప్యాపిలి మండలంలోని గ్రామా లలో బెల్ట్ షాపుల జోరు, ఏరులై పారుతున్న నాటుసారాపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.**

ప్యాపిలి జూలై 30 ప్రభాతవార్త: మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి గ్రామాలలో బెల్ట్ షాపుల ఏర్పాటు కోసం ఐదు వేల రూపాయలను నుండి పది వేల వరకు తీసుకుని అనుమతులు ఇస్తున్నారని విమర్శలు ఉన్నాయి. డిపాజిట్ చెల్లించి పెట్టుకున్న బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. ప్యాపిలి మండలంలో బెల్ట్ షాపులు లేని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు.ప్యాపిలి మండలం లోని జలదుర్గం, ఊటకొండ, గార్లదిన్నె, మాదవరం, రామకృష్ణాపురం, రాచర్ల, అలేబాద్, అలేబాదుతాండా, బూరుగల గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చల విడిగా ఉన్నట్లు వినికిడి. మండలం లోని గార్లదిన్నె, మాదవరం, రామ కృష్ణా పురం, రాచర్ల, అలేబాద్, అలేబాదు తాండా, బూరుగల గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాలు నాటుసారా నిలయాలుగా మారాయని చెపుతున్నారు. ఏనుమర్రి గ్రామ హైవేపై హోటల్లో మద్యం విక్రయిస్తున్నారని స్థానికులు చెపుతున్నారు. గ్రామంలో నాటు సారా కంటే మద్యం బాటిల్ విచ్చలవిడిగా నాలుగు షాపులు అమ్మకాలు కొనసాగుతున్నాయి... హైవేపై వెళుతున్న వాహనాలు ఆపి మద్యం కొనుగోలు చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.. వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపు పెట్టుకోవాలంటే మద్యం సిండికేట్ వ్యాపారులకు డిపాజిట్ చెల్లించాలని సెలవిస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం షాపు నిర్వాహకులు మద్యంను పంపిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. నాటుసారా, అక్రమ మద్యంను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. మామూళ్ళు ఇవ్వకపోతే కేసులు నమోదు చేసి వేదింపులకు గురి చేస్తారనే వాదనలు ఉన్నాయి. సంపాదన అంతా సారా, మద్యం తాగడానికే ఖర్చు పెట్టి కుటుంబాలను వీధి పాలు చేస్తున్నారని మహిళలు వాపోతున్నారు. గ్రామాలలో జోరుగా సాగుతున్న బెల్ట్ షాపులను నివారించాల్సిన పోలీసులు కూడ తమ పని కాదన్నట్లు చెపుతారు కానీ మామూళ్ళు మాత్రం ఇవ్వాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పల్లెసీమలను నాశనం చేస్తున్న బెల్ట్ షాపులను నివారించి కుటుంబాలను కాపాడాలని మహిళలు కోరారు...

# లక్ష్మీనరసింహాస్వామి కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న మంత్రులు బీసీ, ఆనం





కొలిమిగుండ్ల, జూలై 30, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొండపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి కుంభాభిషేక మహోత్సవం మరియు దివ్య కళ్యాణమహోత్సవ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మరియు ఆయన సతీమణి బీసీ ఇందిరమ్మ, దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి ఈ కళ్యాణమహోత్సవంలో పాల్గొన్నారు. వీరికి మండలం లోని టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ పూజా కార్యక్రమంలో శిఖరంపై కలశం, గోపురంపై కలశం మంత్రుల చేతులమీదుగా అలంకరించారు. అనంతరం వేదపండితులచే పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2019లో అనాడు చంద్రబాబు సమక్షంలో శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవాలయాన్ని పునరుద్దరిస్వామని మాట ఇవ్వడం జరిగింది. మాట ప్రకారం రాంకో యాజమాన్యం శ్రీలక్ష్మీనరసింహాస్వామి జీర్ణోద్ధరణకు పూనుకొని పూర్తిచేశారు. వారికి మండలం తరుపున, నియోజకవర్గం తరుపున రాంకో వారికి అభినందనలు తెలిపారు. శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆశీస్సులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు ఆ స్వామివారి ఆశీస్సులుండాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. రాంకో సౌజన్యంతో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంత్రుల పర్యటన సందర్భంగా సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో గట్టి బందోస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాంకో ప్రసిడెంట్ రామరాజు, అడ్మిన్, యూనిట్ హెడ్ మీనాక్షి సుందర్, జనరల్ మేనేజర్ రవికుమార్, మండల టిడిపి నాయకులు, మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, విఆర్ లక్ష్మీరెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, పులి ప్రకాష్‌రెడ్డి, పి వెంకటమల్లారెడ్డి, టిసి వెంకటరాముడు, వెంకటేశ్వర్‌రావు తదితర గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## బ్యాంకులకు.. పటిష్ట భద్రత..!

: దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
: ఖాతాదారులను హెచ్చరిస్తూ సైబర్ మోసాల గురించి తెలియజేయాలి.
: భద్రతా ప్రమాణాలపై జిల్లాలోని బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.




కర్నూలు, జూలై 30, ప్రభాతవార్త : నేర నివారణే ప్రథమ లక్ష్యంగా కర్నూలు జిల్లాలోని అన్ని బ్యాంకులు పకడ్బందీ భద్రతను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. బ్యాంకుల భద్రతా ప్రమాణాల పై జిల్లా ఎస్పీ జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల మధ్యప్రదేశ్, మహరాష్ట్ర, తమిళనాడు, హర్యానా వంటి పలు రాష్ట్రాలలో హైవే ప్రక్కన ఉన్న బ్యాంకుల్లో జరిగిన దొంగతనాలను గుర్తు చేశారు. అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు పకడ్బందీగా భద్రతను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాంకు లోపల, బయట అన్ని ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజా భద్రత చట్టం ప్రకారం మన్నిక కలిగిన సెన్సార్ సీసీ కెమెరాలు , బ్యాంకులలో దొంగలు పడిన వెంటనే అత్యవసర పరిస్థితుల్లో సెక్యూరిటీ అలారం మోగే విధంగా అందరూ అప్రమత్తం అయి బ్యాంకు వారికి మెసెజ్లు, అలర్ట్స్ వచ్చే విధంగా భద్రతను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి బ్యాంకులో సెక్యూరిటీ గార్డులు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. లారీ డ్రైవర్స్ లారీలలో కార్లను డెలివరీ చేసేందుకు వచ్చి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి దొంగలు దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. సెలవు రోజులలో రెక్కి చేస్తారన్నారు. కొందరి ఖాతాదారుల ఖాతాలలో అతి పెద్ద మొత్తాలలో లావాదేవీలు జరిగినప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్ల గురించి ఖాతాదారులను అప్రమత్తం చేయాలన్నారు. ఓటీపీ ఫ్రాడ్స్, ఎపికె ఫైల్స్, డిజిటల్ ఫ్రాడ్స్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ గురించి ఖాతాదారులకు బ్యాంకులలో హెచ్చరిస్తూ సైబర్ మోసాల గురించి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ బ్యాంకులను సందర్శించి సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్, ఎస్బిఐ మేనేజర్ అబ్దుల్ రావూఫ్ , కరూర్ వైశ్య బ్యాంక్ పీరయ్య , స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి , కర్నూలు పట్టణ సిఐలు రామయ్య నాయుడు, నాగరాజా రావు, శ్రీధర్, విక్రమ్ సింహా, చంద్రబాబు నాయుడు, మన్సురుద్దీన్ , నాగశేఖర్ , సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్ , ఎస్సైలు, సైబర్ ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చే విధంగా చంద్రబాబు పాలన..!

- ఆలూరు ప్రాంత అభివృద్ధికి సీఎం కృషి
- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

దేవనకొండ, జూలై30, ప్రభాతవార్త; సీఎం చంద్రబాబునాయుడు అన్నివర్గాల ప్రజలకు నచ్చేమెచ్చే విధంగా ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నాడని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని భాగంగా బుధవారం మండలకేంద్రమైన దేవనకొండలో నిర్వహించారు. ముందుగా స్థానిక బస్టాండు వద్ద ఆయనకు ఈదులదేవరబండ సుభాన్ ఆధ్వర్యంలో క్రేన్‌తో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ప్రధాన రహదారుల వెంబడి కూమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వీరభద్రగౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసిందన్నారు. అదేవిధంగా ఆగస్టు నెలలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, దేవనకొండలో రూ.70 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం కృషి చేయడం జరిగిందన్నారు. ఆలూరు ప్రాంతానికి సాగునీరు అందించి అభివృద్ధి చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులదేవరబండ సుభాన్, టీడీపీ నాయకులు బడిగింజల రంగన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, ఆకుల వీరేష్, మాలిక్‌బాషా, రాజయ్య, వెంకటస్వామిగౌడ్, రాజాసాబ్, ఎంపీటీసీ తిమ్మప్ప, వెలమకూరు, బేతపల్లి, చెల్లెలచెలిమల, గుడిమిరాళ్ల సర్పంచులు భాస్కర్, మహేశ్వర్‌రెడ్డి, చిన్నరామప్ప, శేషిరెడ్డి, కూటమి నాయకులు నీలకంఠగౌడ్, వీరేష్, మస్తాన్, నాగేశ్వరరావు, పురుషోత్తంగౌడ్, చాంద్‌బాషా, రుద్ర, మహేష్, సతీష్, ఉచ్చీరప్ప, కిరణ్‌కుమార్, రవి, రామాంజనేయులు, వీరయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలతో జిల్లా జడ్జి శ్రీవల్లి అవగాహన సదస్సు



ఆదోని జులై 30 ప్రభాతవార్త : అమరావతి నగర్ 35వ వార్డు హైస్కూల్ ఆవరణలో మహిళలను చిన్న పిల్లల అక్రమ రవాణా అనే అంశాలపైన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జస్టిస్ శ్రీవల్లి మాట్లాడుతూ మన వార్డులలో సరైన చదువులు చదువుకోక పోవడం వలన ప్రస్తుత సమాజములో కొంతమంది మన అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పిల్లలను, ఆడవారిని నమ్మించి వెంట తీసుకువెళ్ళి విదేశాలకు తరలించి శారీరకంగా, మానసికంగా హింసలు పెట్టడమే కాకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఇటువంటివి జరగకుండా ఉండాలంటే మన పిల్లలను జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నతోన్నత చదువులు చదివించి, చిన్న వయసులోనే పిల్లలకు పెళ్ళిళ్ళు చేయడం మానుకోవాలని పిల్లలకు తల్లిదండ్రులు సరైన మార్గదర్శకత్వం చేసి, చదువుకోక పోవడం వలన మనము పడుతున్న కష్టనష్టాలను పిల్లలకు అర్థమయ్యేలా వివరించాలని వివరించారు.ఈ కార్యక్రమము ఆదోని 1వ పట్టణ సిఐ శ్రీరామ్, హైకోర్టు నియమిత సభ్యులు లోకేష్ కుమార్, న్యాయవాది నవీన్ రెడ్డి,35వ మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, టిడిపి నాయకులు మహమ్మద్ బాషా మొదలైన పాల్గొన్నారు.

# సూపర్‌సిక్స్ అని చెప్పి మోసం చేశారు..!

**- సోత్రం ఎర్రగుడిలో బాబుషూరిటీ మోసం గ్యారంటీ - పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**క్రిష్ణగిరి, జులై30, ప్రభాతవార్త :** సూపర్‌సిక్స్ అని చెప్పి చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేశారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు.క్రిష్ణగిరి మండల పరిధిలోని సోత్రం ఎర్రగుడి గ్రామంలో బుధవారం నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి ఆమె ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,కెఇ సుభాషిణీ, నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు.ఆమె గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ మీకు 1500 వస్తున్నాయా అని మహిళలను అడిగారు. తల్లికివందనం అందరికి వచ్చిందా అని అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ జాబితాలో మీ పేర్లు ఉన్నాయా మీకు డబ్బులు వచ్చాయా అని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో రైతన్నలకు సీజన్‌లోనే నగదును వారి ఖాతాలకు జమచేశామన్నారు.ఏడాది పొడవున ప్రతి నెల ఒక సంక్షేమపథకాన్ని ప్రజలకు అందించా మన్నారు. క్యాలెండర్‌ను నాడు విడుదల చేసి అమలుచేశామన్నారు. మీ ఇళ్లకు తెదేపా నాయకులు సుపరిపాలనలో తొలిఅడుగుకు వచ్చినప్పుడు మీరు నిలదీయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కంగాటివెంకటరామిరెడ్డి,జడ్పీటిసి కెఇ సుభాషిణీ,గ్రామనాయకులు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, కటారికొండ మాధవరావు, సుభాష్, తిమ్మరాజు, తెలుగు వెంకటేష్, మహేశ్వరరెడ్డి, శ్రీనాథరెడ్డి, పెనుమాడ బారాఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి అంకురార్పణ చేసిన మాజీ ఎమ్మెల్యే

**- 58 సెంట్లు స్థలాన్ని విరాళంగా అందజేసిన మాజీ ఎమ్మెల్యే**

**ఆదోనిలీగల్, జులై30, ప్రభాతవార్త :**





ఆదోని పట్టణంలోని ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి బుధవారం మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అంకురార్పణ చేశారు. మండలంలోని కపటి గ్రామంలో మోహన్‌రెడ్డి ట్రేడర్స్ ఫామ్ ఎహస్ ఎదురుగా ఇస్కాన్ టెంపుల్ నిర్మించడానికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి 58 సెంట్లు స్థలాన్ని విరాళంగా అందజేశారు. అలాగే మోహన్‌రెడ్డి ఇతరులు స్థల దాతలు కలిసి 120 సెంట్లు ఇవ్వగా మొత్తం 1.78 సెంట్లలో దేవాలయాన్ని నిర్మించేందుకు ఇస్కాన్ దేవాలయం పెద్దలకు ఈ స్థలాన్ని అందించడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే దేవాలయాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఆలయ నిర్మాణంలో పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారవేత్తలు అందరూ భాగస్వాములై నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్, ఇస్కాన్ కిరణ్, చంద్రశేఖర్, సురేష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు బసవన్నగౌడ్, ప్రతాప్‌స్వామి, విరుపాక్షిస్వామి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, అశోక్‌నందారెడ్డి, సుబ్బారెడ్డి, గుర్రెడ్డి, నారాయణ, భాస్కర్, దేవదాస్ పాల్గొన్నారు.

## యాగంటిలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పూజలు

**వెల్దుర్తి, జులై30, ప్రభాతవార్త :**



పుణ్యక్షేత్రాలలో ఒకటైన యాగంటిలో బుధవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.యాగంటి ఉమామహేశ్వరస్వామిని ఆమె దర్శించుకొని అభిషేకం, కుంకుమార్చన జరిపించారు. ఆలయ పండితులు ఆమెకు శాలువతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. రైతులను కష్టాల నుంచి గట్టెంచాలని ఆ ఉమామహేశ్వరస్వామిని వేడుకున్నామన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను నియమించాలి

**హులగుండ, జూలై 30, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన హోళ గుంద లోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని సీపీఎం పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపు లో భాగంగా హోళగుంద మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ నాయకులు వెంకటేష్ నాగరాజు ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి కబీర్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ స్కూలు నందు వివిధ గ్రామాల నుంచి దాదాపు 1780 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలి 65 మంది ఉపాధ్యాయులుఉండాల్సిన ఈ పాఠశాలలో కేవలం 23 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. భోజనశాలకు ఒక షెడ్డు నిర్మించాలి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికులకు కూలీలు పెంచాలి యూనిఫామ్, బుక్స్ విద్యార్థులకు అందించాలి త్రాగునీటి సమస్య తో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, బోరు నీరు తాగి అనారోగ్యానికి గురవుతున్నారని చెడిపోయిన వాటర్ ప్లాంట్ ను బాగు చేయించాలని సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరం - విఆర్ఎస్పీ పికప్ ఆనకట్టకు.. సాగునీరు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మండలంలోని వడ్లరామాపురం, కురుకుంద, ఇందిరేశ్వరంతో పాటు కొన్ని చెరువులకు సాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు ఉంది. అయితే సంగమేశ్వరం నుంచి విఆర్ఎస్పీ పికప్ ఆనకట్ట వరకు పైపులైన్ ద్వారా ఎత్తిపోతాల పథకం పూర్తి చేసుకుంటే 170క్యూసెక్కుల నీటితో 19వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని ఇరిగేషన్ అధికారులు నివేదికలు సిద్ధం చేసిన్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెరువులు, ప్రాజెక్టులు అభివృద్ధితో పాటు రైతులకు సాగునీరు అందిచనుంది. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే ప్రాజెక్టు ద్వారా రైతులకు రెండు పంటలకు సాగునీరు పుష్కలం.. రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ రైతుల శ్రేయోస్సు కోసం ప్రాజెక్టులు, చెరువుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపధ్యంలోనే ఎన్నో సంవత్సరాలుగా రైతన్నలకు రెండు పంటలకు సాగునీరు పుష్కలంగా అందించేందుకు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల పరిధిలోని విఆర్ఎస్పీ పికప్ ఆనకట్ట నుంచి రైతులకు సాగునీరు అందించేందుకు సంగమేశ్వరం ఎత్తిపోతాల పథకం ద్వారా రూ.70కోట్లు నిధులు మంజూరు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిన్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు ద్వారా స్థిరపడిన చెరువులు ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, కురుకుంద, వడ్లరామాపురం, ఇందిరేశ్వరం గ్రామాలతో పాటు కొత్తపల్లి, గువ్వలకుంట్ల, నందికుంట, గోకవరం, దుద్యాల చెరువులతో పాటు బావపురం, పాలెంచెరువులకు ఈ ప్రాజెక్టు ద్వారానే సాగునీరు అందించాల్సి ఉంది. ఎంఎల్‌ఏ సహకారంతో త్వరలోనే నిధులు మంజూరు అవుతే సంగమేశ్వరం నుంచి విఆర్ఎస్పీ పికప్ ఆనకట్ట వరకు పనులు ప్రారంభం త్వరలోనే చేసేందుకు పాలకులు, అధికారులు, సిద్దంగా ఉన్నట్లు సమాచారం. రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించడమే ఆశయం విఆర్ఎస్పీప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డి.. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి శ్రీకారంతో విఆర్ఎస్పీ ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ.70కోట్ల నిధులతో ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. రైతన్నలకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు సంగమేశ్వరం ఎత్తిపోతాల పథకం నుంచి విఆర్ఎస్పీ పికప్ ఆనకట్ట వరకు సాగునీరు పుష్కలంగా అందుతాయని తెలిపారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే పనులు కొనసాగించే విదంగా చొరవ తీసుకుంటామని విఆర్ఎస్పీ ప్రాజెక్టు చైర్మన్ పోచా బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

## ముస్సిపల్ ప్రైమరీ పాఠశాలను సందర్శించి ఏపీ రాష్ట్ర హాజ్ కమిటీ సభ్యులు

**కర్నూలు విద్య, జూలై 30, ప్రభాతవార్త:**



కర్నూలు నగరంలోని 48వ వార్డులోని కారల్‌మార్క్స్ నగర్‌లో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్‌ను రాష్ట్ర హాజ్‌కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలి ఖాన్ సందర్శించి అక్కడి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసు కున్నారు. భోజనం రుచి, శుభ్రత, డైలీ మెనుపై అరాతీశారు. విద్యార్థులకు పెట్టె భోజనంలో నాణ్యత లేకుండా రాజీ పడకుండా నాణ్యత పాటించాలని ప్రభుత్వం ఇచ్చిన మెను తప్పనిసరిగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రి టీజీ భరత్ విద్యపట్ల పాఠశాలలో అందుతున్న వస్తువుల పట్ల మధ్యాహ్నం భోజన ఏర్పాట్ల పట్ల శ్రద్ధ వహిస్తున్నారని ఆయన వివరించారు.

## దోమలు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలి

**కొత్తపల్లె, జూలై 30, ప్రభాతవార్త:**



దోమలు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని మలేరియా నివారణ సబ్ యూనిట్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. జ్వరాల మోతతో ఇబ్బంది పడుతున్న గువ్వలకుంట్ల ఎస్సీ కాలనీని ఆయన బుధవారం సందర్శించారు. బాధితుల ఆరోగ్యపరిస్థితిని ఆరాతీశారు. గ్రామంలో జరుగుతున్న పారి శుధ్య పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ వాతావరణం మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వర్షాకాలంలో వర్షపునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో దోమలు వ్యాప్తి కాకుండా ఫాగింగ్ చేయించాలని వైద్యసిబ్బందికి సూచించారు. ప్రతిఒక్కరు దోమతెరలు వాడి దోమకాటు నుంచి రక్షించుకోవాలన్నారు. జ్వరం, జలుబు, దగ్గు, ఒంటి నొప్పులు ఉంటే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సంప్రదించాలన్నారు. వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన మొక్కలు అందించాలి

**రుద్రవరం, జూలై 30, ప్రభాతవార్త:**



రైతులకు నాణ్యమైనమొక్కలనే అందించాలని ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉద్యానవనశాఖాధికారి దస్తగిరి తెలిపారు. బుధవారం మండలంలోని పెద్దకంబలూరు మెట్ట వద్ద ఏర్పాటుచేసిన 3-ఎఫ్ అయిల్‌ఫాం నర్సరీని పరిశీలించారు.ఈ సందర్భంగా 3-ఎఫ్ జోనల్ మేనేజర్ మోహన్‌రెడ్డి, ఏరియా మేనేజర్ నాగరాజు, నర్సరీ ఇంచార్జ్ అనిరుధ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది,పెద్దకంబలూరు గ్రామ, మండలంలో ఉన్నటువంటి అయిల్‌ఫాం నర్సరీని పరిశీలించడం జరిగిందన్నారు. రైతులకు నాణ్యమైన మొక్కలు సమృద్ధిగా పెంచి ఇవ్వాలని అదేశించారు. అదేవిధంగా ఉద్యానశాఖ ద్వారా అయిల్‌ఫాం పెంపకానికి హెక్టారుకు రూ.29 వేలు సబ్సిడి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల రైతులుతమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని ఉద్యానశాఖాధికారి దస్తగిరి కోరారు.

## కౌలురైతులకు అన్నదాత సుఖీభవ

**వెల్దుర్తి, జులై30, ప్రభాతవార్త :**



కౌలురైతులకు అన్నదాత సుఖీభవ వస్తుందని మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష తెలిపారు. మండలంలోని రామళ్లకోట గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ నిర్మలతో కలిసి నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ పట్టారైతులతో సమానంగా కౌలురైతులకు రెండు విడతలుగా రూ.20వేలు అందనున్నట్లు తెలిపారు. కౌలుకార్డులు లేని రైతులు విఆర్వోను సంప్రదించి కౌలుకార్డులు పొందాలన్నారు. కౌలుకార్డుల జారీ 31తో ముగుస్తుందన్నారు. బ్యాంకుల ద్వార పంటల భీమా చేసుకోవచ్చన్నారు. వేరుశనగ, ప్రత్తి, కంది, ఆముదం, వరి, ఉల్లి, మిరప , సజ్జ, కొర్ర, మొక్కజొన్న పంటలకు జులై31వ తేదిలోపు రైతులు లోన్ తీసుకొన్న బ్యాంక్‌లను సంప్రదించి ప్రత్తి,వేరుశనగ పంటలకు వాతావరణ ఆధారిత పంటల భీమా, ఇతర పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనా పథకం కింద నమోదు చేసుకొవాలని ఏఓ రైతులను కోరారు. రైతుసేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర దిగువ కాలువపై ఐరన్ ఫుట్ బ్రిడ్జి నిర్మాణం

**- పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా**

**కౌతాళంరూరల్, జూలై30, ప్రభాతవార్త;**



మండలంలోని ఉరుకుంద-ఒబుళాపురం మార్గంలో ఉన్న తుంగభద్ర దిగువ కాలువపై ఉన్న ఐరన్ ఫుట్ బ్రిడ్జి ఇటీవల కూలిపోయిందని పత్రికల్లో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా స్పందించారు. బ్రిడ్జి సరిగా లేకపోవడం వల్ల పాదాచారులు నడవడానికి ఇబ్బంది ఉందని, మూడు రోజుల క్రితం స్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్న విద్యార్థుల్లో ఒకరు బ్రిడ్జికి పడిన రంధ్రం నుంచి నీటిలో పడిపోయారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించి ఐరన్ ఫుట్ బ్రిడ్జి అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక్కరోజులో బ్రిడ్జికి ఐరన్ షీట్ వేయడంతో పాటు ఒరిగిన రెయిలింగ్‌ను పునఃరుద్ధరించారు. ఐరన్ ఫుట్ బ్రిడ్జికి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెచ్చినందుకు ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారపార్టీ నాయకులతో సమీక్ష సమావేశమా..!

**- సర్పంచులు,ఎంపీటీసిలు లేని సమీక్ష సమావేశం - ప్రోటోకాల్ పాటించని ఉన్నతాధికారులు**

**నందవరం, జూలై 30, ప్రభాతవార్త:**



కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు క్షేత్రస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చి దిద్దాలని జడ్పీటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌ల స్థానిక ఎన్నికలు నిర్వహించి ఎన్నికల్లో గెలుపొందిన వారికి గ్రామాభివృద్ధికి కృషిచేయ డానికి పట్టడం కట్టడం విధితమే. కేంద్రనిధులను, రాష్ట్ర నిధులను వారి వారి ఖాతాల్లో జమచేసి గ్రామాల్లో సమస్యలను పరిష్కారానికి కృషిచేయాలని జిల్లా ఉన్నతాధికారులకు తెలపడం జరిగింది. జిల్లా అధికారులు క్రిందిస్థాయి అధికారులకు అటు సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసిలకు సంబంధించి ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా డివిజన్‌స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటుచేసి గ్రామాల్లో ఉన్నటువంటి తాగునీటి డ్రైనేజీ, రోడ్డు వ్యవస్థ తదితర అంశాల గురించి ప్రజా వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అందరు సహకరించాలని సమావేశాలు ఏర్పాటు చేస్తారు. బుధవారం జిల్లా అధికారుల అదేశాల మేరకు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరధ్వాజ్ నందవరం మండల రెవిన్యూ కార్యాలయంలో ప్రజా ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేశారు. గ్రామాల అభివృద్ధికి మండలంలో 15 మంది సర్పంచులు, 17 మంది ఎంపిటిసిలు ఒక కోఆప్సన్‌మెంబరు, జడ్పీటిసి ఉండగా ఈసమావేశానికి సర్పంచ్ తోట సావిత్రికి మాత్రమే పిలుపునిచ్చారు. ప్రజాప్రతిధులు నిర్వహించాల్సిన సమావేశం అదికాస్త అధికారపార్టీ సమావేశంగా మార్చి ఆ నాయకులతో అధికారులు చర్చలు జరిపి సమావేశం పూర్తిచేశారు. మండలంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు ప్రజా ప్రతినిధులతో నిర్వహించాల్సిన సమావేశాన్నిఅధికార పార్టీ నాయకులతో నిర్వహించడంలో అంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి. డివిజన్‌స్థాయి అధికారులు, మండల రెవిన్యూ అధికారులు మండల పరిషత్ అధికారులు కనీసం ప్రోటోకాల్ కూడ పాటించడం లేదని ప్రతినిధులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు నందవరంలో జరుగుతున్న ఇలాంటి సంఘటనలు గుర్తించి స్థానిక అధికారులకు చర్యలు తీసుకోవాలని ప్రజలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కోరుతున్నారు. మండల రెవిన్యూఅధికారి వివరణః ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరధ్వాజ్ నిర్వహించిన సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరుకాలేదా మీరు వారికి తెలుపలేదా అధికార పార్టీ నాయకులకే ఈ సమావేశమా అని వార్తప్రతినిధి చరవాణి ద్వారా వివరణ కోరగా రెవిన్యూ అధికారి కె శ్రీనివాసులును మాట్లాడుతూ సమావేశం సర్పంచ్‌లకు, జడ్పిటిసిలకు అందరికి నిర్వహించాల్సింది కానీ నందవరం సర్పంచ్ తోట సావిత్రి హాజరయ్యారని మిగిలిన ప్రజా ప్రతినిధులకు మళ్లీ సమావేశం నిర్వహిస్తామని మాటదాటవేశారు.

## సంక్షేమ హాస్టళ్ల బాట..

**ఆలూరు రూరల్ జూలై 30, ప్రభాతవార్త:**



ఆలూరు నియోజకవర్గం లో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువైయస్ జగన్ పిలుపు మేరకు , ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి సూచన మేరకు ఆలూరు నియోజకవర్గం వైయస్ ఆర్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్ల బాట జరిగిన కార్యక్రమంలో పాల్గొ కర్నూలు జిల్లా వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు రెడ్డిపోగు ప్రశాంత్ గారు ఆలూరు నియోజకవర్గం ఆలూరు టౌన్ లోని భాయ్స్ బిసి హాస్టల్ మరియు గర్ల్స్ హాస్టల్ లో మరియు సందర్శించి అక్కడి సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేశారూ. అనంతరం విద్యార్థులతో సమావేశమై అక్కడ వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి స్వయంగా వారినే అడిగి తెలుసుకున్నారు. వారికి ఇచ్చిన వసతులు సరిగా లేవు అని,ఈ మధ్య కాలం లోనే ఇచ్చిన స్కూల్ బ్యాగ్లు చిరిగి పోయి తీవ్ర అవస్థలు పడుతున్నారు. అని,అదే విధంగా తాగు నీటి సమస్యను కూడా విద్యార్థులు, వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు బి.మణిరెడ్డి, వైస్సార్సీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గిరి, స్టూడెంట్ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోము, ఆస్పరి మండలం సోషల్ మీడియా వింగ్ కన్వీనర్ శ్రీను, స్టూడెంట్ వింగ్ మండల విభాగం విజయకృష్ణ, హుళగుందా అంరేష్, స్టూడెంట్ వింగ్ జిల్లా నాయకులు సంతోష్, మధు, హేమంత్, దీపు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈర్నస్వామివారి సన్నిధిలో టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు

**- శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న పాలకుర్తి తిక్కారెడ్డి**

**- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు, పూజారులు**

**కౌతాళం, జూలై30, ప్రభాతవార్త;**



కౌతాళం మండలంలోని ప్రసిద్ధగాంచిన శ్రీ లక్ష్మి నరసింహ(ఈరన్న) స్వామి వారిని బుధవారం కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా ఆయన శ్రీ లక్ష్మి నరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు, పూజారులు ప్రత్యేక పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా పూలమాలతో సన్మానించి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చ్నెనబసప్ప ధని, యువ నాయకులు బాపురం సుధీర్‌రెడ్డి, జిల్లా కార్యనిర్వహణాధికారి కొట్రేష్‌గౌడ్, రమేష్‌గౌడ్, కురుగోడు, దొడ్డన్నగౌడ్, సిద్ధు, ఎరిగేరి శేఖర్, రంగస్వామి, సోమశేఖర్ ఆచారి, నరసింహులు, రవి పాల్గొన్నారు.

## అనుమానితులు.. సమాచారం ఇవ్వండి - ఎస్సై సురేష్

**వెలుగోడు, జులై30, ప్రభాతవార్త :**



బ్యాంకు యందు అనుమానితులని గమనిస్తే మేజర్లు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సురేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని బ్యాంకర్లకు అయన స్వయంగా వెళ్లి నోటీసులను అందజేశారు. అయన మాట్లాడుతూ బ్యాంక్ ప్రవేశంలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులను అప్రమత్తంగా ఉంటాలని, బ్యాంక్ సీసీ కెమెరాలలో బ్యాంక్ ప్రవేశించే ప్రజల చిత్రాలను చక్కగా వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని బ్యాంకర్లకు నోటీసులు ఇవ్వడం జరిగింద న్నారు. బ్యాంక్ యందు మాస్కులు, వంకీ టోపీలు ధరించిన వచ్చిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీసులకు సమాచారం ఇవ్వాలని బ్యాంకర్లకు పలు సలహా, సూచనలు తెలియజేయడం జరిగింద న్నారు. పట్టణంలోని ఎస్‌బీఐ మేనేజర్ పాండురంగడు, కెనరా బ్యాంక్ మేనేజర్ హరివనం ప్రదీప్, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ సుధారాణి, అంధ్రప్రగతి బ్యాంక్ మేనేజర్ షేక్ కరీమ్‌లను కలిసి సూచన పత్రాలను అందిజేసి బ్యాంక్ పరిసరాలను పరిశీలించడం జరిగిందన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ జగన్‌మోహన్**

**బండిఆత్మకూరు, జూలై 30, ప్రభాతవార్త:**



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ అన్నారు. మండలంలోని రామాపురం గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్‌నేరాల పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు పాటించాలని బాల్యవివాహాలు చేయరాదని గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామంలో ఏవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఏమైన అవాంఛనీయ సంఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనధికార లేఔట్లను క్రమబద్దీకరించుకోవాలి

**నందికొట్కూరు, జూలై 30, ప్రభాతవార్త :**

పట్టణంలో అనుమతులు లేకుండా వేసిన అక్రమలేఔట్లను క్రమబద్దీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కావున 30.06.2025 లోపల రిజిష్టర్ కాబడిన ప్లాట్లు, అక్రమ లేఔట్లను ఈ పథకం క్రింద క్రమబద్ధీకరణ చేసుకోవచ్చునని పట్టణ ప్లానింగ్ ఆఫీసర్ రంగస్వామి తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ పథకం ద్వారా మార్గదర్శకాలు జారీ చేస్తు పురపాలక పరిపాలనా శాఖ వారు జీ.ఓ.యం.ఎస్.నెం.134 యం.ఎ.మరియు యు.డి.26.7.25న ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా టి.పి.ఓ.తెలిపారు.

## ఎస్టీ,ఎస్సీ మహిళలకు ఉచిత జర్మనీ భాషా శిక్షణ

**నందికొట్కూరు, జూలై 30, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తాడేపల్లి వారు రాష్ట్రం మొత్తంలో మూడు కేంద్రాలలో 50 మంది చొప్పున మొత్తం 150 మహిళలకు జర్మనీ భాషా నందు 8 నుండి 10 నెలల పాటు (బిఎస్సీ,జిఎన్ఎం)నర్సింగ్ నందు డిగ్రీ పట్టా కలిగిన షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగల మహిళా యువతకు ఉచిత వసతితో కూడిన శిక్షణ కార్యక్రమమును కల్పించే విధంగా నూతన ప్రతిపాదనలను ఏపి రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ సహకారంతో సాంఘీక సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖతో ఒప్పందం కుదుర్చుకొని విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి ప్రధాన కేంద్రంగా శిక్షణ ఇవ్వబడుతుందని జిల్లా ఎసస్సీ సంక్షేమం మరియు సాధికారిత అధికారి చింతామణి ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో చేరేందుకు బి.ఎస్.సి. నర్సింగ్ పూర్తి చేసి రెండు సంవత్సరాలు క్లినికల్ అనుభవం కలిగిన ఎస్సీ,ఎస్టీ.మహిళలు లలేదా జి.ఎన్.ఎం. నర్సింగ్ పూర్తి చేసి మూడు సంవత్సరాలు క్లినికల్ అనుభవం ఉండాలని, వయస్సు 35 ఏళ్ళ లోపు ఉండాలని ఆమె తెలిపారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు శిక్షణ కొరకు తమ బయోడేటాతో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు స్కాన్ చేసి పంపాలని పూర్తి వివరాలకు జిల్లా సంక్షేమ మరియు సాధికారత అధికారి వారి కార్యాలయం, పొన్నపురం కాలనీ, బసవతారక నగర్ నందు సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ప్రభుత్వ లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు

**చాగలమర్రి, జూలై 30, ప్రభాతవార్త:**



మండలంలోని పెద్ద వంగలి గ్రామానికి చెందిన జవాన్ ఆశోక్ (26) ఈనెల 28న విధులు నిర్వహిస్తు శ్రీనగర్‌లో మృతి చెందాడు. శ్రీనగర్ నుంచి మృతదేహాన్ని బుధవారం స్వగ్రామానికి తరలించారు. చాగలమర్రికి చేరుకున్న వీర జవాన్ మృతదేహంతో పాటు మండలంలోని సుమారు 200 మంది యువకులు జాతీయ జెండాలతో ద్విచక్రవాహనాలపై ర్యాలీగా మృతదేహాన్ని పెద్దవంగలి గ్రామానికి ఊరేగింపుగా తరలించారు. అక్కడ ప్రభుత్వ లాంఛనాలతో మృతదేహం జాతీయ జెండా కప్పి గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు తహశీల్దార్ విజయకుమార్, ఎస్ఐ సురేష్, పోలీస్‌సిబ్బంది, సిఆర్పీ సిబ్బంది, గ్రామాధికారులు, ప్రజలు హాజరై మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## వృదాగా ప్రవహిస్తున్న నీరు..

**- పట్టించుకోని అధికారులు**

**పగిడ్యాల, జూలై 30,ప్రభాతవార్త :**



పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లోని కిందిపేట కాలనీలో మినీవాటర్ ట్యాంక్ నుండి 10యేళ్లుగా వృదాగా నీరు ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనీ సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్ ఆరోపించారు. బుధవారం సిపిఎం బృందం వృదాగా పోతున్న వాటర్ ట్యాంక్‌ని కాలనీవాసులుతో కలిసి పరిశీలించారు. పీక్కర్‌సాహెబ్ మాట్లాడుతూ మినీవాటర్ ట్యాంక్ నుండి వృదాగా ప్రవహిస్తున నీరు ఇండ్లముందు పోవడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు నడవలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాత్రి సమయంలో దోమకాటు వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నారనీ, అదేవిధంగా విషసర్పాలు సంచరించడంతో కాలనీవాసులు భయంగుప్పిట్లో పెట్టుకుని కాలంవెళ్లదీస్తున్నారన్నారు. కిందపేట సమస్య గురించి అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితంలేదన్నారు. తక్షణమే అధికారులు స్పదించి సమస్యలను పరిష్కరించాలనీ లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామనీ హెచ్చరించారు. సిపిఎం నాయురాలు కురువ బీరమ్మ, శ్రీనివాసులు , శ్రీరాములు, కాలనీవాసులు, రామచంద్రుడు, వీరమ్మ, సుశీలమ్మ, భూలక్ష్మి, వెంకటలక్ష్మమ్మ, మల్లమ్మ, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

## సిపిఐ 24వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**ఆస్పరి, జూలై 30,ప్రభాతవార్త:**



కర్నూలులో ఆగష్టు 9నుండి 11వరకు జరిగే సిపిఐ మహాసభలను నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి విరుపాక్షి, సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలోని కార్యా లయంలో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సిపిఐ 1925 డిసెంబర్ 26న అవిర్భవించిందన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలు ఏర్పాటుకు అనేక పోరాటాలు చేసిందని, దున్నే వానికే భూమి అనే నినాదంతో లక్షలాధి ఎకరాలు రైతులకు పంపిణి చేసిందన్నారు. హంద్రీ నీవా ప్రాజెక్టు పూర్తి చేసి లక్షలాధి ఎకరాలకు సాగు,త్రాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామాంజిని, రంగప్ప, బజారి, మహానంది, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు బాలురులకు వేరువేరు హైస్కూల్ ఏర్పాటు చేయాలి..!

: ఉర్దూ మరియు కన్నడ హైస్కూల్ ను బై పరిగేషన్ చేసి వేరుగా హైస్కూల్ ను కొనసాగించాలి..



హుళగుంద, జూలై 30, ప్రభాతవార్త ః
బాలికలకు బాలురులకు వేరువేరు హైస్కూల్ ఏర్పాటు చేసి ఉర్దూ మరియు కన్నడ హైస్కూల్ ను బై పరిగేషన్ చేసి వేరుగా హైస్కూల్ ను కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఈస అబ్దుల్ హమీద్ షబ్బీర్ అబ్దుల్ రెహమాన్ ఉర్దూ స్కూల్ ఛైర్మన్ ఇర్ఫాన్. ఉర్దూ స్కూల్ మాజీ ఛైర్మన్ బర్కత్ ఇర్ఫాన్ కొలిమి సలామ్ కోరారు ఈ సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల బాలికలకు మరియు బలరులను వేర్వేరు హైస్కూల్ ఏర్పాటు చేయాలని ఎంఈఓ 2 కబీర్ కు విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన హుళగుంద జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఉర్దు మీడియంను బై ఫర్గేషన్ చేసి వేరువేరుగా హైస్కూల్ కొనసాగించాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న హైస్కూల్లో ఒక భాగం ఉర్దూ మరియు కన్నడ స్కూల్ గా ఉన్నది హుళగుంద లో మొత్తం మూడు మీడియం హైస్కూల్ ఉన్న విషయం మీకు తెలిసిందే ఇంగ్లీష్ కన్నడ మరియు ఉర్దూ మీడియంలు ఉన్నాయి. ఇంగ్లీష్ మీడియంలను బాలురు మరియు బాలికలు వేరు చేసిన కానీ ఉర్దూ మీడియం లకు ఇది చాలా కష్టంగా మారుతుందని ప్రస్తుతం ఇక్కడ ఉర్దూ మీడియం లకు ఉపాధ్యాయులు ముగ్గురు మాత్రమే ఉన్నారు. ఇంకా మూడు పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. కాబట్టి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉర్దూ మీడియం లను బై ఫర్గేషన్ చేసి కేవలం 6 నుండి 10 వ తరగతి వరకు ఉర్దూ మీడియంకో ఎడ్యుకేషన్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు ఇవన్నీ చేయడానికి ఇక్కడ సిబ్బంది మరియు బిల్డింగ్ అన్ని సౌకర్యాలు అనుకూలంగా ఉన్నాయన్నారు. అంతే కాకుండా హుళగుంద మండల లో ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్నది మరియు హుళగుంద మండలానికి చెందిన చుట్టుపక్కల గ్రామాలలో ఫీడింగ్ స్కూల్ గా ఉన్న హుళగుంద ప్రైమరీ ఉర్దూ స్కూల్లో 90 మంది విద్యార్థులు ఎల్లార్తి ఉర్దూ స్కూల్లో 60 మంది విద్యార్థులు మరియు ఇంగలదహాళ్ ప్రైమరీ ఉర్దూ స్కూల్లో 30 మంది పిల్లలు ప్రస్తుతం ఉర్దూ మీడియం లో చదువుతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని హుళగుంద జడ్పీహెచ్ఎస్ ఉర్దూ స్కూల్ను బైపరిగేషన్ చేసి వేరుగా కో ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయాలన్నారు.

## మేలురకం విత్తనాలు వాడండి - ఏడిఎ

చాగలమ ర్రి, జూలై 30, ప్రభాతవార్తః



రైతులు తమ పొలాల్లో వ్యవసాయఅధికారులు సూచించిన మేలురకం విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందాలని జిల్లా వనరుల వ్యవసాయ సహాయ సంచాలకులు చెన్నయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెద్దబోధనం గ్రామంలో వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం మరియు స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి రంగనేతాజీ ఆధ్వర్యంలో పొలం పిలుసో_ంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ మొక్కజొన్న, మినుము పంటల్లో అధిక ఎరువులు వాడడం వల్ల నేల చౌడు భూములుగా మారి దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. సమగ్ర ఎరువుల యాజమాన్యంపాటించాలని ప్రస్తుత పరిస్థితుల్లో ఇది అత్యవసరమని తెలిపారు. ఏడిఎ విజయశేఖర్ పంటమార్పిడి మరియు వాటి యొక్క ఉపయోగాలు రైతులకు వివరించారు. పంట మార్పిడి చేసుకోవడం వల్ల చీడ పీడల ప్రభావం తగ్గి ఆశించిన దిగుబడులు వస్తాయని రైతులు ఒకే పంట వేయకుండా పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. రైతులు తమ వాటా ప్రిమియం చెల్లించడానికి ప్రభుత్వం నిర్దేశించిన తేదిలు ఈనెల 31 నుండి వరి ఆగష్టు 15 వరకు గడువు ఉన్నందు వల్ల ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఈఓ రేవతి, కళ్యాణ్ నాయక్, రైతులు రైతులు పాల్గొన్నారు.

## మహిళా ప్రధానోపాధ్యాయురాలుపై వివక్ష చూపడం సరికాదు..!

– ఎమ్మెల్యే అనుచరుడు వ్యవహారశైలి మార్చుకోకపోతే అండగా కాంగ్రెస్ పార్టీ

ఆదోని అర్బన్, జూలై 30,ప్రభాతవార్త :



మహిళా ప్రధానోపాధ్యాయురాలుపై వివక్ష చూపడం సరైంది కాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గత కొన్ని రోజుల క్రితం ఆదోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలుపై వస్తున్న వార్తలపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. బుధవారం ఆదివాసీ కాంగ్రెస్ ఛైర్మన్ మారుతిరావు, మాజీ కౌన్సిలర్ దిలీప్‌దోక, పట్టణ అధ్యక్షులు సాయినాథ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు శ్రీనిత్‌లు స్వయంగా విద్యాలయానికి వెళ్లి సమస్యపై విచారించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రధానోపాధ్యాయురాలుగా తను విధులను నిర్వహిస్తున్నా తనపై ఉద్దేశపూరితంగా సమస్యలను సృష్టిస్తున్నారని తెలుసుకోవడం జరిగిందన్నారు. గత 12సం॥లుగా బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేత అనేకసార్లు ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా అవార్డులను పొందారని, ఇటువంటి అధికారిణిని ఎమ్మెల్యే పార్థసారథి అత్యంత అనుచరుడు తనపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నాడని తెలిసిందని, పైగా ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక అధికారిణి అయిన గిరిజన మహిళా ప్రధానోపాధ్యాయురాలిపై ఎమ్మెల్యే అనుచరుడు అధికార దుర్వినియోగం చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే సంబంధిత అధికారులు. ఈ విషయంపై స్పందించి తగు చర్యలు చేపట్టి గిరిజన మహిళా ప్రధానోపాధ్యాయురాలికి అండగా నిలిచి న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే అనుచరుడు తన వ్యవహారశైలి మార్చుకోవాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి చట్టపరంగా పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారు.

## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

– తహసీల్దార్ లక్ష్మీ నారాయణ

హాలహర్వి, జూలై30, ప్రభాతవార్త;



వీఆర్వోలు భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లక్ష్మీ నారాయణ ఆదేశించారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వీఆర్వోలు వివాదాస్పద భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాల్లో రైతుల నుంచి నీటి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే చౌకదుకాణాల ద్వారా కార్డుదారులకు రేషన్ బియ్యం సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో బీటీ బ్రహ్మయ్య, ఆర్.చంద్రశేఖర్, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

## చెత్తసంపదకేంద్రము నిర్వహణ అద్భుతము

కోవెలకుంట్ల, జూలై 30, ప్రభాతవార్త :



కోవెలకుంట్ల మేజరు గ్రామ పంచాయితీ పరిదిలో ఈఓ ప్రకావ్‌నాయుడు సారధ్యంలో నిర్వహిస్తున్న చెతసంద కేంద్రము అద్భుతంగా ఉందని జిల్లా పంచాయితీ అదికారి లలిత అన్నారు. బుదవారము జిల్లా పంచాయితీ అదికారి లలిత కోవెలకుంట్ల పంచాయితీ కార్యాలయంను అకస్మికంగా తనికీ చేశారు అక్కడున్న రికార్డులను అన్నింటిని తనికీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు అనంతరము స్థానిక ఊర్దూ స్కూలు పక్కన ఉన్న చెత్తసంపదకేంద్రమును పరిశీలించి ఈఓను అబినందిస్తూ నిర్వహణ చాలా అద్భుతంగా ఉందని కితాబు ఇచ్చారు. అనంతరము సంస్కృత పాఠశాల అవరణం లో నిర్మిణము చేపట్టిన శోనలింగేశ్వర అలయంలో పూజలు చేశారు. మండల పరిషత్ కార్యాలయం జరిగే ఒక రోజు శిక్ష కార్యక్రమమును ప్రారంబించి అక్కడ ప్రసగించారు. యంపిడిఓ వరప్రసాదు, పంచాయితీ సెక్రటరీలు , ఈఓపిఅర్డి ప్రకాశ్‌నాయుడు పాల్గొన్నారు.

## బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

– ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ కృష్ణ

మంత్రాలయం, జూలై30, ప్రభాతవార్త;



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలను ప్రజలు, బ్యాంకు ఖాతాదారులు తప్పకుండా వినియోగించుకోవాలని ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ కృష్ణ అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో పొదుపు మహిళలు, సీసీలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎంజేజేవై, పీఎంఎస్‌వై పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎవరైనా ప్రమాదవశాత్తు మృతిచెందితే సుమారు రూ.2 లక్షలు బీమా వర్తిస్తుందన్నారు. కావునా అందరూ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అసిస్టెంట్ మేనేజర్ కీర్తన, సీసీలు రామాంజినేయులు, ఖాజా, బసవరాజు పాల్గొన్నారు.

## కరివేన, నల్లకాల్వ గ్రామాలలో పొలం పిలుస్తుంది

: ఈనెల లోపు రైతులు పంటల భీమా చేయించుకోవాలి : హేమలత

ఆత్మకూరు, జూలై30, ప్రభాతవార్త:



రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్నలు సాగు చేస్తున్న పంటలపై అవగాహన కల్పించేందుకు ఎంతో ప్రతిష్టానాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమం బుదవారం మండల పరిధిలోని కరివేన, నల్లకాల్వ గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని ఆత్మకూరు మండల వ్యవసాయశాఖ అధికారి హేమలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీబావ రైతులు ఎన్‌పిసిఐ ఇన్ అక్యూటివ్ ఉన్న రైతులు బ్యాంకు నందు సంప్రదించి యాక్టివేషన్ చేయించుకునే విదంగా చొరవ తీసుకోవాలన్నారు. రైతులు సాగు చేస్తున్న పంటలను ఈనెల చివరిలోపు భీమా చేయించుకోవాలని తెలిపారు. ఎకరాకు రైతు వాట రూ.680 చెల్లించాలన్నారు. కరివేన గ్రామంలో రైతు సేవా కేంద్రంలో రైతులకు యురియా పంపిణి చేయడం జరిగిందని వివరించారు. యురియా వాడకం గురించి అవగాహన కల్పించారు. 500ఎంఎల్ నానోయురియా 40కేజిల యురియా బస్తాకు సమానం అని నానోయురియా వాడడం వలన రవాణ, పెట్టుబడి ఖర్చు తగ్గి వాతవరణ కాలుష్యం ఉండదన్నారు. పంట ఉత్పత్తి 10శాతం పెరుగుతుందని, నానో యురియా వాడకం వలన నత్రజని వినియోగశాతం 85 నుంచి 90 వరకు ఉంటుందన్నారు. డ్రోన్ ద్వారా నానో యురియా ఎకరానికి 350 ఎంఎల్ పచికారికి సరిపోతుందన్నారు. మొక్కజొన్న సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాఉ సూచనలు పాటించి పంట దిగుబడి అధికంగా రావాలంటే మెలకువలు పాటిస్తే లాబాలలో పంటలు సాగుచేయ వచ్చని తెలిపారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి సతీష్, రాజశేఖర్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పార్వతిబాయి, అశోక్, మాజీ ఎంపిటిసి సీనియర్ రైతు శివశంకర్‌శర్మ, పాల్గొన్నారు.

## నేడు అవుకుకు మంత్రి బీసీ రాక

అవుకు రూరల్, జూలై 30, ప్రభాతవార్తః



నంద్యాల జిల్లా అవుకు పట్టణానికి గురువారం రాష్ట్ర రోడ్ల భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి రానున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అరుణ్ నాయక్ తెలిపారు. ఈసందర ్భంగా అరుణ్ నాయక్ మాట్లాడుతూ అవుకు తిమ్మరాజు చెరువు (పెద్దచెరువు)నుంచి గాలేరు నగరి సుజల స్రవంతి కాల్వ ద్వారా గేట్లు ఎత్తి నీటిని గండికోటకు నీటిని తరలించే కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధిస్తే రూ.లక్ష నగదు

నాఊపిరి ఉన్నంత వరకు చదువుకున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తా

– ఎ.వి.నారాయణరెడ్డి, జయసుధ దంపతులకు ఘన సన్మానం

ఆత్మకూరు, జూలై30, ప్రభాతవార్త :



కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చిన్నప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎ.వి.నారాయణరెడ్డి ఆయన సతిమణి జయసుధా అన్నారు. బుదవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు తరగతి గదులు నిర్మాణం పనులు చేపట్టి పూర్వ విద్యార్థిగా చదువుకున్న పాఠశాలకు అన్ని విదాలుగా విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా సొంత ఖర్చుతో తరగతి గదులను నిర్మించి ప్రారంభోత్సవం సందర్బంగా కళాశాల ప్రిన్సిపల్ సుంకన్న ఎ.వి.నారాయణరెడ్డి, జయసుదలను ఘనంగా పూలమాలతో స్వాగతం పలికారు. విద్యార్థులు వివిద నృత్యాలు, బహుమతులు ఎంతో అలరింప చేశాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎ.వి.నారాయణరెడ్డి మాట్లాడుతూ నేను ఇంటర్ చదువుకునే సమయంలో సరైన సమయానికి బస్సు లేకపోతే సైకిల్‌పై వచ్చి ఇంటర్ పూర్తి చేశానని గుర్తు చేశారు. పాములపాడు మండల పరిధిలోని బానుకచర్ల గ్రామానికి చెందని నేను ఒక్కప్పుడు చదువు కోసం కష్టపడి ఈరోజు వ్యాపార రంగంలో ఎన్నో శిఖరాలు అందుకునానని తెలిపారు. కళాశాలలో విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాల కోసం చదువును పూర్తిచేసుకోవాలన్నారు. ఇంటర్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన వారికి రూ.లక్ష నగదు ప్రోత్సాహం అందించేందుకు ముందుటానని వివరించారు. ఎంతో మంది పేదరికంలో నలుగుతు పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాని దృష్టిలో ఉంచుకోని ప్రతి విద్యార్థి తమ చదువులను పూర్తి చేసుకోని ఎన్నో బావితరాల భవిష్యత్‌కు బాటలు వేసే విదంగా నేటి విద్యార్థులు ముందుకు రావాలన్నారు. కళాశాల అభివృద్ది కోసం నేను ఎన్ని చేసిన తక్కువే నని నా తల్లిదండ్రుల ఆశయాలను మించి విజయాలను సాధించి వ్యాపార రంగంలో ప్రపంచానికే చాటిచెప్పే విదంగా మా జీవితం కొనసాగిస్తునని తెలిపారు. పాఠశాల అభివృద్ది కోసం ఎన్ని లక్షలు ఖర్చు పెట్టిన తక్కువే నని ప్రస్తుతం సమాజంలో ప్రతి విద్యార్థికి సమయపాలన, క్రమశిక్షణ ఉంటే భవిష్యత్‌లో విజయం సాధించవచ్చు అన్నారు. కళాశాలలో పూర్వ విద్యార్థిగా ఉంటూ విద్యార్థి, విద్యార్థుల కోసం ఏ పనిచేయడం కోసమైన తమ వంతుసహయ సహకరాలు ఎల్లావేళాల ఉంటాయని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన అద్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. నంద్యాల డిప్యూటిడీఈఓ సునిత, నందికొట్కూరు కళాశాల ప్రిన్సిపల్ రఘురామచార్యులు, పాములపాడు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ మేనేజర్ ప్రసాద్, పువ్వాడి బాస్కర్, ఉపాధ్యాయులు రఫీక్, ఫైజుల్లా, అద్యాపకులు రవికుమార్, సుధాకర్, మహిళ అద్యాపకులు సుహిసిని, కవిత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ముసుగులో దుర్మార్గాలుబ్రహ్మకుమారి సంస్థపై విచారణ జరపాలి

కర్నూల్ హాస్పిటల్, జూలై 30, ప్రభాతవార:



_ఆధ్యాత్మిక సంస్థ ముసుగులో మహిళలపై లైంగిక, మానసిక వేధింపులు దాడులు, మోసపూరిత కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయని ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయాలపై విచారణ జలపాలని నిరాకార శివ పరమాత్మ ఆధ్యాత్మిక విశ్వ విద్యాలయ వ్యవస్థాపకురాలు మంజుల, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరిలు ఆరోపించారు. కర్నూలు అంబేడ్కర్ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బ్రహ్మకుమారి మీరా, మైల రాధాకృష్ణలు ఆధ్యాత్మిక బోధనల పేరుతో మహిళలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తాము బాధితుల ఫోన్ కాల్స్, వీడియో ఆధారాలు సేకరించామని, కుట్టు మిషన్ పేరుతో మహిళలను మూడు నెలల పాటు బంధించినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. మహిళలను ఇతర రాష్ట్రాలకు పంపిన ఘటనలపై కూడా తీవ్రంగా స్పందించారు.ఆధ్యాత్మిక బాబాల ముసుగులో జరుగుతున్న దురాగతాలపై ప్రభుత్వాలు మోనంగా ఉండకూడదన్నారు బ్రహ్మకుమారి మీరా, మైల రాధాకృష్ణలపై నేరపూరిత చర్యలు తీసుకోవాలని, ఓం శాంతి కర్నూలు కేంద్రాన్ని మూసి వేయాలని వారు డిమాండ్ చేశారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సైతం వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

## టిడిపి నాయకుడుని పరామర్శించిన ఎమ్మెల్యే

నందికొట్కూరు,జూలై 30,ప్రభాతవార్త:



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు సాదీ చాంద్ అనారోగ్యానికి గురై కర్నూలులో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న నియోజవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య బుధవారం ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకొని తొందరగా కోలుకొని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటి చైర్మన్ ఎస్.ముర్తుజావలి, పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు జమీల్, అబ్దుల్లా, డాక్టర్.వనజ తదితరులు పాల్గొన్నారు.

## కంపచెట్ల మధ్య నీరు నిండుగా ఉన్న బోరు

పత్తికొండ, జూలై 30, ప్రభాతవార్త :



పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఉన్న బోరులో నీరు పుష్కలంగా ఉన్న కంపచెట్లు పెరిగి పోవడంతో ప్రజలు వినియోగించుకోలేక పోతున్నారు. గతంలో బోరు(చేతి పంపు)ను ఐసిడిఎస్ కార్యాలయం, ఆంజినేయస్వామిగుడి వారు సమీపంలోని ఇతరులు బోరు బావి నీటిని వాడుకునే వారు. అయితే ఇటీవలే కాలంలో బోరు చుట్టు విపరీతంగా పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెరిగి పోవడంతో ఎవరు అటు వెళ్ళేందుకు భయపడుతున్నారు. నీరు ఉండి గ్రామ పంచాయితీ వారి నిర్లక్ష్యం, సమీప కార్యాలయాల అధికారులు పట్టించుకోక పోవడంతో అపరిశుభ్రంగా మారి బోరు నీరు నీటిని వాడుకోలేక పోతున్నారు. ఇప్పటి కైన సంభంధిత అధికారులు బోరు వద్ద పెరిగి పోయిన పిచ్చి మొక్కలను తొలగిస్తే 10మంది ఆనీటిని వాడుకునే అవకాశం కలుగుతుందని పలువురు కోరారు.

## టీడీపీ తోనే సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ది

గోనెగండ్ల, జూలై30, ప్రభాతవార్త :



టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ది సాధ్యం అని తెలుగుయువత మండల ఉపాధ్యక్షుడు ముల్లా మాబాషా అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వం ఎర్పడిన ఏడాది కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి.ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు.ఏడాది కాలంలో గోనెగండ్లలోని మండలంలోని పలు గ్రామాలలో రూ.4.65కోట్లతో సీసీరోడ్డు,డ్రైనేజి ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో టీడీపీ బలమైన కార్యకర్తలను కలిగి ఉన్నారని వచ్చే స్థానిక ఎన్నికలలోపు మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహాకారంతో మరింత బలపడుతుదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముల్లా అల్లాబకాష్, రమేష్, రామాంజి,వీరేష్,అంజి,రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల స్థితిగతుల అవసరాల నిమిత్తం సర్వే

: శాస్త్రీయ పద్ధతుల ద్వారా రైతులకు ఆదాయం – ఏడి రామాంజినాయక్

పగిడ్యాల, జూలై 30,ప్రభాతవార్త :



రైతుల స్థితిగతులు అవసరాల నిమిత్తం సర్వే నిర్వహిస్తున్నామనీ ఏడి రామాంజి నాయక్ అన్నారు. పగిడ్యాల మండల పడమర ప్రాతకోటలోని పశు వైద్యశాలను బుధవారం ఏడి రామాంజినాయక్ తనిఖీచేసి రికార్డులను పరిశీలిచారు. ఏడి మాట్లాడుతూ రైతుల స్థితిగతులు, ఆదాయం, పశుసంపద ఎలావుంది ఆదాయం వస్తుందా లేదా పశుసంపద, వ్యవసాయం ద్వారా ఎటువంటి సాంకేతికతను ఉపయోగిస్తున్నారు, సాంప్రదాయ విధానాలపై సర్వేచేయడం జరుగుతుందన్నారు. శాస్త్రీయ సాంకేతిక పద్ధతుల ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. శాస్త్రీయ యజమాన్య పద్ధతులు ఉపయోగించి కృత్తిమ గర్భదారణ ద్వారా లింగనిర్ధారణ వీర్యం ద్వారా పేదూడలు పుడుతాయనీ దీంతో అభివృద్ధి చెందడంతో పాటు పాల ఉత్పత్తి పెరిగి రైతులకు ఆదాయం వస్తుందన్నారు. గొర్రెలు, మేకల మాంసపు ఉత్పత్తి పెంచేందుకు మేలు రకాలు, ఉత్పత్తి మందమార్పిడి చేయడం వల్ల మంచి బరువు పిల్లలు పుడుతాయనీ రోగనిరోదక శక్తి వుంటుందన్నారు. మాంసం ఉత్పత్తి ఆదేవిధంగా గిరిజ, వనజాకోళ్ళ ఒక్కొటి 100 నుండి 150గుండ్లు పెడతాయనీ ఉత్పత్తి పెరగడంతో రైతులకు ఆదాయం వస్తుందన్నారు. పశువులకు పశుగ్రాసం కత్తిరించే యంత్రాలను ఉపయోగించడ వల్ల పశుగ్రాసం వృదాకాదన్నారు. సర్వద్వారా రైతులకు బ్యాంకుల నుండి పాడిపశువులకోసం పశుకిసాన్ పథకం కోసం దరఖాస్తులు చేయిస్తామన్నారు. పశుపోషణకోసం రూ.2లక్షలు రుణం ఇస్తారనీ, సక్రమంగా రుణం కట్టడంవల్ల వడ్డీ బ్యాంకు తగ్గించడం జరుగుతుందనీ ఏడి రామాంజినాయక్ తెలిపారు. అనంతరం శస్త్ర చికిత్స నిమిత్తం పాడిగేదలను పరిశీలించారు. పాడిగేదల యజమానురాలుతో మాట్లాడారు. పడమర ప్రాతకోట పశువైద్యాధికారి డాక్టర్ విజయభాస్కర్, పశుసంవర్థక సహాకకురాలు సంధ్య పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన వైసిపి ప్రజాప్రతినిధులు

ఆస్పరి, జూలై 30, ప్రభాతవార్త :



మండలంలో నెలకొన్న సమస్యలపై ఆలూరు ఎమ్మెల్యే బుషినే విరుపాక్షి ఆధ్వర్యంలో వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని ఆస్పరి మండల ప్రజా ప్రతినిధులు ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో బుధవారం కలిశారు. ఆస్పరి ఎంపిపి సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, ఎంపిటిసిలు మాట్లాడుతు మండలంలో నెలకొన్న సమస్యలను మాజీ సి.ఎం.దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు.ఆయన సానుకూలంగా స్పంధిస్తూ రాబోయే స్తానిక సంస్థల ఎన్నికలలో పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థులకు అండగా ఉండి అన్ని స్థానాలలో వైసిపి విజయకేతనం ఎగురవేయాలని అందుకు కృషి చేయాలన్నారని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మనపై నమ్మకం పోలేదని, మన పార్టీని బలోపితం చేసుకుంటూ ముందుకు వెళ్ళాలన్నారు. రాబోయే 2029లో వైసిపి అధికారంలోకి వస్తుందన్నారు. ఎంపిటిసిసీలు రాధాకృష్ణ, శ్రీరాములు, శంకర్, వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహానంది, మాజీ ఎంపిటిసి మురళీమోహన్, తిమ్మప్ప, తెవుల ప్రకాష్‌యాదవ్, రాజన్న గౌడ్, బొబ్బిలి ప్రభాకర్‌రెడ్డి, కౌలుట్ల, వేణు, లక్ష్మన్న,కాక ప్రభాకర్, రామలింగ, ఈరన్న, పెద్దయ్య పాల్గొన్నారు.

## నీటిముంపు భూముల్లో తోటలు సాగుచేయరాదు

కొత్తపల్లె, జూలై 30, ప్రభాతవార్తః

నీటి ముంపు భూముల్లో తోటలు సాగుచేయరాదని తహశీల్దార ఉమా రాణి అన్నారు. కపిలేశ్వరం సమీపంలో శ్రీశైల జలాశయం వెనుక మునగకుండా మిగిలిన నీటి మునక భూముల్లో సుమారు 15 ఎకరాల్లో పలువురు రైతులు నాటిని మామిడి మొక్కలను విఆర్వో వేణుగోపాల్, గ్రామ రెవిన్యూ సహాయకులతో కలిసి పోలీసుల సమక్షంలో బుధవారం మామిడి మొక్కలను తొలగించారు. శ్రీశైలం జలాశయం వెనుక జలాల్లోసర్వం కోల్పోయి ఏ అధారం లేక మిగులు భూముల్లో మొక్కలు నాటుకున్నామని సుమారు 20 సంవత ్సరాల నుంచి ఈ భూములు మేం సాగుచేసుకుంటున్నామని రైతులు అవేదన వ్యక్తం చేశారు. జీవనాధారం లేక ఇబ్బందులుపడుతున్నామని ఉన్నతాధికారులు స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు.

## ప్రజలను మోసం చేసినా కూటమి

ఎమ్మిగనూరు రూరల్, జులై 30, ప్రభాతవార్త:

ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి పప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వైస్సార్సీపీ ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, 24 వార్డు కౌన్సిలర్ అంజినమ్మ 24వార్డు ఇంచార్జ్ బజారి, 25వార్డు ఇంచార్జ్ బనవాసి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యములో వైస్సార్సీపీ నియోజకవర్గం ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాలమేరకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్య క్రమం లో భాగంగా మంగళవారం వారు మాట్లడుతూ వార్డులో తిరుగుతూ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలను కు అబ్దాలు చెప్పి కూటమి అధికారములోకి వచ్చి ఇంత వరుకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదు అని అలాగే బాబు షూరిటీ మోసం గ్యారంటీ అని ప్రజలకు వివరించారు. తల్లికి వందనం అరకొర వేసి గొప్పలు చెప్పుకోవడం, రైతు పెట్టుబడి సహాయం, ఫీజు రీయాంబర్స్ మెంట్, మహిళలకు చేయూత, నిరోద్యోగాభృతి, నేతన్న నేస్తము మొదలగు మరిఎన్నో హామీలు తుంగలోకి తొక్కినారు అని వాళ్ళు ఆవేదన వ్యక్త పరుచారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం కు బుద్ధి చెప్పాలని వాళ్ళు తెలియపరుచారు. వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, చేనేత జిల్లా అధ్యక్షులు శివ, మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి, బజారి, సావిత్రమ్మ, నాగరాజు, బండ రాజశేఖర్, మహేష్, బజారిరెడ్డి,గురువా మాబాష్, చాకలి వీరేష్, నాగరాజు, రవిచంద్ర, నారాయణ స్వామి, బొమ్మతి నాగరాజు, రామచంద్ర రెడ్డి, గురు ప్రసాద్ పాల్గొన్నారు.

## మహానంది కుటుంబానికి అండగా ఉంటాం..

– వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి

– తక్షణ ఆర్థిక సాయం కింద రూ.20 వేలు అందజేత

మంత్రాలయం, జూలై30, ప్రభాతవార్త,

మంత్రాలయం మండలంలోని చిలకలడోణ గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త బోయ మహానంది(46) మంగళవారం రాత్రి హాలహర్వి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మార్గమధ్యలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప ్‌రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకుని బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబానికి రాంపురం రెడ్డి సోదరులు కుటుంబం అండగా ఉంటుందని మనోధైర్యం నింపారు. ప్రదీప్‌రెడ్డి తక్షణ ఆర్థిక సాయం కింద రూ.20 వేలను బాధితా కుటుంబ సభ్యులకు అందజేశారు.

## గోనెగండ్లలో డెంగ్యూ కేసు నమోదు

–ఏడాదిలో 12 డెంగ్యూ కేసులు నమోదు

గోనెగండ్ల, జూలై30, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన గోనెగండ్లలో రెండవ సచివాలయ పరిధిలోని బుధవారం బాలికకు డెంగ్యూ వ్యాధి సోకిందని ఏపీహెచ్‌వో హనుమంతు తెలిపారు.ఈ వ్యాధి పట్ల ప్రజలు ఆ ప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామంలోని వ్యాధి సోకిన వీదిలో వైద్య సిబ్బంది పర్యటించారు. వీదిలోని ప్రజలకు అవ గాహన కల్పించారు. నిలువ ఉన్న నీటిని పరిశీలించారు. వీదుల్లో ఉన్న మురుగు నీటి ని తొలిగించారు. ఆదేశాలు జారీ చేశారు.వారు మాట్లాడుతూ దోమలు పెరగడం ద్వార మలేరియ, డెంగ్యూ చికున్‌గూన్యా,వ్యాధులు ప్రభలుతాయాన్నారు.ఏడాది కాలంలో మండలంలోని పలు గ్రామాలంలోని పలు గ్రామాలలో కలుపుకొని 12 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. మండలంలోని హెచ్ కైరవాడి, చిన్నమరివీడు, వేముగోడు, కులుమాల, పెద్దమరివీడు, గంజహళ్లి, అయ్యకొండ, గోనెగండ్ల గ్రామాలలో 12 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి.నీరు నిలువ ఉన్న చోట అయిల్‌బాయిల్, ఎంఎల్ ఆయిల్ స్ప్రెయింగ్ చేయించారు.డెంగూ ్య వాధి సోకిన వారి ఇంట్లోలో దోమలు ప్రభలకుండా మందును పిచికారి చేయాలన్నారు.ఇండ్ల పరిసరాలలో దోమలు ప్రభలకుండా పెరిత్రియం ద్రావణంను పిచికారి చేయించాలని వైద్యసిబ్బందికి సూచించారు. గ్రామంలోని పలు వీదులలో మురుగునీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమలు నివారణ మందును పిచికారి చేయాలన్నారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్యం ఉన్నట్లు తెలిస్తే వెంటనే గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి రావాలిని వైద్యసిబ ్బంది గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో కృష్ణుడు, బలరామ్, పరిమళ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017,(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

TENDER NOTICE

The tenders are invited through eNivida portal for Annual Contract for providing Security Guards/ Peon at Area Offices under Regional Office, Secunderabad from Reputed Man Power Services. The Bid may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is **22.08.2025 at 2.00 P.M. and will be opened on same day at 2.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule/ website. Any changes will be placed only on NSC web-site.

No. 6(2)/HR/NSC–HYD/2025-26
DATED 30.07.2025

GAJANAND SINGH
REGIONAL MANAGER

# సుపరిపాలనకు ప్రజల నుండి.. అపూర్వ స్పందన

**దేవాదాయ శాఖ భూములను ఒక ఎకరా కూడా అన్యాక్రాంతము కానివ్వం దేవాదాయ శాఖ మంత్రి**

**బనగానపల్లె రూరల్, జూలై 30, ప్రభాతవార్త:** దేవాదాయ శాఖ భూములను ఒక ఎకరా కూడా అన్యాక్రాంతము కానివ్వమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ రి సర్వే ద్వారా ఆలయ భూములను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వంలో పూజారులు, ఆలయ పండితుల ద్వారా దేవాదాయ శాఖ అధికారులు పాలక సభ్యులు పనిచేస్తున్నామన్నారు. ధూప దీప నైవేద్యాల కోసం 66 కోట్ల 27 లక్షల రూపాయలతో 5,523 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాల కోసం 10,000రూపాయలు ఇస్తుండగా ,గత ప్రభుత్వం 5000 రూపాయలు మాత్రమే ఇచ్చినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో 772 కోట్ల రూపాయలతో 459 ఆలయాలు నిర్మాణం పూర్తి కాగా 324 ఆలయాల పనులు జరుగుతున్నాయని 125 ఆలయాలు పనులు మొదలు పెట్టాల్సిందని తెలిపారు. అదేవిధంగా బనగానపల్లె నియోజకవర్గం లో 60 ఆలయాలకు ధూప దీప నైవేద్యాల కొరకు 10,000 రూపాయలు



ఇస్తున్నామని, నియోజవర్గంలో 5 కోట్ల 94 లక్షల రూపాయలతో రెండు ఆలయాలు పూర్తి కాగా ఏడు ఆలయాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రామతీర్థంలో శ్రీరామచంద్రుని విగ్రహం యొక్క తల విరగడం జరిగిందని, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రథం తగలబెట్టడం జరిగిందని, దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో దుర్గామాత వెండి సింహాలు తస్కరించబడ్డాయని ఇలాంటి వాటిపై కూటమి ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేస్తుందని దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. పురాతనమైన పవిత్రమైన ఆలయాలైనటువంటి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం ఆలయాలను ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా వాటి విశిష్టత భంగం కాకుండా పునర్ నిర్మిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ లేకుంటే పింఛన్లను ఏ విధంగా పంపిణీ చేస్తారన్నగా నేడు సచివాలయం అధికారులతో ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు తల్లికి వందనం పథకం ద్వారా ఎంతమంది బిడ్డలు ఉన్నప్పటికీ తల్లులకు నగదు జమ చేశామన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు జగన్ పాలను గుర్తుచేసుకొని ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినాప్పటికీ వైసిపి పార్టీ ప్రతిపక్ష హోదా కోసం ప్రయత్నం చేసిందని విమర్శించారు. గడిచిన నాలుగున్నర దశబ్దాల్లో 94 సీట్లు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , నాయకత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళలాగా పనిచేస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లాలో ప్రజలు పరామర్శించడానికి కాకుండా జైల్లో ఉన్న తమ సహచరులను పరామర్శించడానికి యాత్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్ రెడ్డి మల్లికార్జున రెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్ పాల్గొన్నారు.

# జిల్లాలో సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం

**కర్నూల్ హాస్పిటల్ జూలై 30 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్రంలో ఈ నెల 2వ తేదీన ప్రారంభమైన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమము కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగిందనీ, జిల్లాలో ఈ కార్యక్రమం నాయకులందరు తమ తమ పరిధిలో కార్యక్రమాలకు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగిందనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వివరించారు. ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, కె.వి. సుబ్బారెడ్డి, కె.యి. జగదీష్, ముంతాజ్ గార్లతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. కర్నూలు జిల్లాలో పార్టీ వివిధ స్థాయిల నాయకులు ప్రజలను ఇంటింటికి వెళ్లి కలుసుకొని గడిచిన సంవత్సర కాలంలో చంద్రబాబునాయుడు గారే నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏమేరకు ప్రజలకు అందాయో తెలుసుకోవడం, అలాగే వారు ఎదుర్కొనుచున్న సమస్యలను తెలుసుకోవడం



ఎప్పటికప్పుడు వాటిని ఆన్లైన్లో పొందుపర్చడం జరిగిందనీ వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వై.సి.పి. ప్రభుత్వం హయాంలో జగన్మోహన్రెడ్డి కొనసాగించిన అరాచక పాలనకొనసాగించడమేకాక, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్లారు. అలాంటి పరిస్థితుల నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెల్తున్నారనీ, ఈ సంవత్సర కాలంలో వారిచ్చిన వాగ్దానాలలో సామాజిక పెన్షన్ల పెంపు, అన్యాక్రాంతమైన భూములను కాపాడేందుకు జి.ఓ. నెం.1 రద్దు, అన్నా క్యాంటీన్ల పునః ప్రారంభం, సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డి.యస్.సి. ద్వారా టీచర్ పోస్టుల భర్తీ, ఉచిత ఇసుక విధానం అమలు, తల్లికి వందనం క్రింద చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి గారి కతాలో 13 వేల రూ. లు బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం, వంటి హామీలు నెరవేర్చడం జరిందనీ, ఇవికాక ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత కింద ఆర్థిక చేయూత వంటి వాటిని కూడా అమలులోకి తీసుకొని రానున్నామని తెలిపారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు నంది మధు, పి.రవికుమార్, సత్రం రామక్రిష్ణుడు, డి. జేమ్స్, పుల్లయ్య చౌదరి, రామచంద్రనాయుడు, రాజశేఖర్, బేత క్రిష్ణుడు, హనుమంతరావుచౌదరి, యస్. షేక్షావలి, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఏ సమస్య వచ్చినా నేరుగా.. సంప్రదించవచ్చు

**: ఎమ్మిగనూరు నూతన డీఎస్పీ గా బాధ్యతలు**

**ఎమ్మిగనూరు క్రైం, జూలై 30 ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా ధైర్యంగా నేరుగా నన్ను సంప్రదించవచ్చని, మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి చెప్పారు. టెక్కలి నుంచి ఎమ్మిగనూరుకు బదిలీపై డీఎస్పీగా బుధవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. తనకు ఇక్కడ తొలి పోస్టింగ్ అన్నారు. ప్రస్తుతం ఇక్కడ డీఎస్పీగా పనిచేస్తున్న ఉపేంద్ర బాబు కర్నూలు దిశ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ.. మొట్టమొదటిసారి ఎమ్మిగనూరు డీఎస్పీగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సబ్ డివిజన్లో నేరాలను నియంత్రించడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడుతామన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా ధైర్యంగా నేరుగా నా దృష్టికి తీసుకు రావచ్చని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన పరిధిలో స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకొని.. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. అవినీతి, అక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలకు తీసుకుంటామన్నారు.బాధ్యతలు చేపట్టిన ఆమెకు సీఐలు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలో సరిపడ యూరియా నిల్వలు..

**: పెండింగుఈకేవైసిని తక్షణం పూర్తి చేయాలి**
**: అర్హులైన రైతులు ఒక్కరు కూడా మిస్ కాకాదు**
**: వ్యవసాయ అదికారులకు కలెక్టరు అదేశాలు**

**నంద్యాల, జూలై 30,ప్రభాతవార్తప్రతినిధి**

జిల్లాలోఅన్నదాత సుఖీభవ లబ్ది కోసం ఇన్యాక్టివ్ ఉన్న రైతుల ఎన్పిసిఐ ఖాతాలను వెంటనే పునరుద్దరించాలని అ ప్రక్రియ వేగము పెంచాలని జిల్లా కలెక్టరు రాజకుమారి వ్యవసాయ అదికారులకు అదేశాలు జారీ చేశారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అగస్టు 2వ తేదిన రాష్ట్రంలో ఉ్న రైతులకు అర్ధిక స్వాలంబన కోసం అన్నదాత సుఖీబవ పథకము ద్వారా చేయూత ఇవ్వడము జరుగుతోందన్నారు. జిల్లాలో సుమారుగా 2.07 లక్షల మంది రైతులు ఉన్నారని అందులో 1.97లక్షల మందికి ఈకేవైసి ఎన్పిసిఇ ఖాతాలు మ్యాపింగ్ చేయడము జరిగిందన్నారు. మొగతా రైతులకు కూడా వెంటనే ఈకేవైసిఐ ,ఎన్పిసిఐ మ్యాపింగ్ అయ్యేలా చూడాలని వ్యవసాయ, రెవెన్యు అదికారులను కలెక్టరు అదేశించారు. అన్నదా సుఖీభవ పథకమునకు సంబందిం నగదు లబ్ది రైతుల ఖాతాల్లో జమ చేసేలా అనునిత్యము పర్యవేక్షణ చేయాలని సూచించారు.జిల్లాలో వివిద మండలాల్లోఇంకను 2463మంది రైతులు ఈకేవైసి పెండింగులో ఉన్నాయని తోణం వాటిని పూరితన చేయాలన్నారుఅదే విదముగా ఎన్పిసిఐ ఇనక అక్టివ్మరియు నాట్ మ్యాపింగ్కు సంబందించి దాదాపు 6000 వేలమంది ఉన్నారు. స్థానిక బ్యాంకర్లతో మాట్లాడి ఎక్కడైతే రైతు ఖాతా ఉంటుందోఆ బ్యాంకు లో వారి అదారు నెంబరు పోన్ నెంబరు ఖాతాకు మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.కొలిమిగుండ్ల మిడుతూరు, ప్యాపిలి, డోన్ అళ్లగడ్డ,ఉయ్యాలవాడ, అవుకు గోస్పాడు, చాగలమర్రి, పాణ్యం, బనగానపల్లె, రుద్రవరము సిరవెల్ల సంజామల,మండలాల్లో ఎక్కువ శాతము పెండింగు ఉన్నాయని వాటిని త్వరితగితిన



బ్యాంకుల్లోయాక్టివ్ చేయించడముతో పాటు ఎన్పిసిఐ పోర్టల్లో డేటా అనుసందానముచేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యు వ్యవసాయ అదికారులను అదేశించారు. అదేవిదముగా అన్నదాత సుఖీభవకు సంబందించి అర్జిలను కూడా త్వరితగతిన పరిస్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అందజేసే యూరియాల వివరాలను తప్పనిసరిగా ఈపాస్ యంత్రంలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులను అందజేసి వారిని ప్రోత్సహించే దిశగా కృషిచేయాలన్నారు.

# రాఘవేంద్రస్వామి సన్నిధిలో నంద్యాల జిల్లా కలెక్టర్



**మంత్రాలయం, జూలై30, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై నంద్యాల జిల్లా కలెక్టర్ విజయకుమారి బుధవారం మంత్రాలయంకు విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సత్రపదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమంత ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని మంగళహారతి ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల పుష్ప మంత్రాక్షింతలతో ఆశీర్వదించారు. వీరి వెంట తహసీల్దార్ రమాదేవి, ఆర్ఐ జనార్ధన్, వీఆర్వో భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియాకు రెక్కలు..!

**చాగలమర్రి, జూలై 30, ప్రభాతవార్తః** మండలంలో ఫర్టిలైజర్ దుకాణాదారులు రైతులను అసరగా చేసుకొని యూరియా ధరలను అమాతంగా పెంచి సొమ్ము చేసుకుంటున్నారు. చాగలమర్రి పట్టణంతోపాటు గ్రామాల్లో పెర్టిలైజర్ స దుకాణాదారులు ఒక యూరియా బస్తా ప్రభుత్వ నిర్ణయించిన రేటు ప్రకారం రూ.260ల నుంచి రూ.270లు ఉండగా రైతుల అవసరాలకు అనుగుణంగా మార్చుకొని ఒక బస్తా యూరియా రూ.400 నుండి రూ.500ల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. మండలంలోని అన్ని గ్రామాల్లో కమర్షియల్ మొక్క జొన్న పంటను రైతులు ఎక్కువగా సాగుచేశారు. మొక్క జొన ్న పంటకు యూరియా ఎక్కువ అవసరం ఉండడంతో దుకాణాదారులు రేటును అమాంతంగా పెంచి సొమ్ము చేసుకుంటున్నారు. అడపా దడపా వ్యవసాయ



(ఫైల్ ఫోటో)

అధికారులు పలు దుకాణాలపై దాడులు చేసి బిల్లులు లేని యూరియాను సీజ్ చేశామని చెప్పుకోస్తున్నారు. కానీ ఆ యూరియా స్టాక్కు ఎన్నిరోజులు సీజ్ చేశారో మళ్లీ బిల్లులు చూపించి అమ్ముకుంటున్నారో అనేది ఆ తనిఖీచేసిన అధికారులకే తెలియాల్సి ఉంది. రేటు ఎక్కువ పెట్టి యూరియా అమ్ముతున్నా అధికారులకు తెలియకపోవడం శోచనీయం. మొక్కజొన్న పైరుకు యూరియా అవసరం ఉన్నందువల్ల రైతులు కొనక తప్పడం లేదు. ఇంత రేటు అమ్ముతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. విస్మమయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం నిర్ణయించి ధరలకు అమ్మేవిదంగా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు-ఏవోః మండలంలోని ఫెర్టిలైజర్స్ దుకాణాదారులు యూరియాను రూ.270లకు విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయఅధికారి రంగనేతాజి హెచ్చరించారు. యూరియా రైతులకు అందుబాటులోఉండేందుకు అన్ని ఆర్బీకేలకు యూరియాను సరఫరా చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలుపంపామని వారంలోపల స్టాక్ వస్తుందన్నారు. యూరియాను అధిక ధరలకు అమ్ముతున్నారని తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో తెలిపారు.

# మంత్రి ఆనంకి మంత్రి బీసీ దంపతుల ఆత్మీయ సత్కారం

**బనగానపల్లె రూరల్, జూలై 30, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలోని తమ స్వగృహానికి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆత్మీయం గా సత్కరించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు,మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్ పర్సన్ బీసీ ఇందిరా రెడ్డి దంపతులు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని శాలువాతో సత్కరించి, గణేశుడు, అయోధ్య బాలరాముడి ప్రతిమలు అందజేసి అభినందించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దంపతులు.

# కర్నూలు లో హైకోర్టు ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం



**కర్నూలు జూలై 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు పర్యటనలో భాగంగా మంగళవారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ న్యాయవాదులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా న్యాయవాదులు ఆయనను కలిసి శ్రీభాగ్ ఒప్పందం లో భాగంగా రాయలసీమ లో హైకోర్టు ఏర్పాటు కు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. స్పందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఎప్పటినుంచో రాయలసీమ వాసులు హైకోర్టు కోరుకుంటున్నారని అదే బీజేపీ విధానం అని అన్నారు. గతంలోనే రాయలసీమ డిక్లరేషన్ లో కూడా బీజేపీ కర్నూలు లో హైకోర్టు ఏర్పాటుకు అనుకూలంగా డిక్లరేషన్ స్పష్టం చేసిందని తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ ఎం. ల్. ఎ పార్థసారథి పాల్గొ న్నారు . రాయలసీమ కోరిక న్యాయమైనదని , అన్ని ప్రాంతాల అభివృద్ధి బీజేపీ విధానం అని తెలిపారు. రాయలసీమ లో అనేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రాంతాల అసమానతలు తొలగిపోవాలంటే అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి తో సమావేశమైన ఎంపీ బస్తిపాటి ,ఎం.ఎల్.ఏ బీవీ

**కర్నూలుజూలై 30, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు నుంచి ఎమ్మిగనూరు మరియు ఆదోని మీదుగా హోస్పెటకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలంటూ మంత్రికి వినతి పత్రం అందజేసిన ఎంపీ, ఎం.ఎల్.ఏకర్నూలు జూలై 30 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు ఎం.ఎల్.ఏ బీ వి జయ నాగేశ్వర రెడ్డిలు సమావేశమయ్యారు.. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనతో భేటీ అయిన ఎంపీ, ఎం.ఎల్.ఏ , కర్నూలు నుంచి ఎమ్మిగనూరు మరియు ఆదోని మీదుగా హోస్పెట్



తోర్నగల్ వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలంటూ వినతి పత్రం అందజేశారు...ఈ సందర్భంగా ఈ రైల్వే లైన్ ఏర్పాటు చేయడం ద్వారా పరిశ్రమల విస్తరణ మరియు కొత్త పెట్టుబడుల ఆకర్షణ, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి ఉతం లభిస్తుందని, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి, ప్రాంతీయ నిరుద్యోగితను తగ్గించడం తో పాటు స్థానికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అలాగే ఎమ్మిగనూరు, ఆదోని చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య, విద్య, రవాణ మరియు అత్యవసర సేవలు విరివిరిగా అందుబాటులోకి వస్తాయని వారు మంత్రి అశ్విని వైష్ణవ్ కి వివరించారు...

# ఎన్డిఏలో బిజేపికి సముచిత స్థానం కల్పించాలి

**- నామినేటెడ్ పోస్టులన్నీ టీడీపి వారికేనా..**
**- బిజేపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్కు మంత్రాలయం బిజేపి ఇంచార్జీ విష్ణువర్ధన్రెడ్డి డిమాండ్..**



**కోసిగి, జూలై 30, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీతో చేతులు కలిపిన టీడీపి రాష్ట్రంలో అధికారం చేపట్టిందని, అయితే తమ బిజేపి కార్యకర్తలకు ఎన్డిఏ ప్రభుత్వంలో ఎలాంటిసముచిత స్థానం లేదని, ఏది జరిగినా కూటమిలోని టీడీపి వారికే నామినేటెడ్ పోస్టులను కట్టబెడుతూ బిజేపి కార్యకర్తలను విస్మరిస్తున్నారి కూటమిలోబిజేపికి సముచిత స్థానం కల్పించాలని కోరుతు మంత్రాలయం నియోజకవర్గ బిజేపి ఇంచార్జీ నల్లగౌను విష్ణువర్ధన్రెడ్డి డిమాండ్ చేసారు.. ఇటీవలజిల్లాల పర్యటనలో భాగంగా కర్నూలుకు వచ్చిన రాష్ట్ర బిజేపి అధ్యక్షులు మాధవ్ను కలసిన విష్ణువర్ధన్రెడ్డి నియోజకవర్గంలో బిజేపి పార్టీకి జరుగుతున్నజరుగుతున్న అన్యాయాన్ని ఎత్తి చూపారు.. ఈ మేరకు విషువర్ధన్రెడ్డి మాట్లాడుతూ ఎన్డిఏ కూటమిలో భాగంగా బిజేపి కార్యకర్తలకు నామినేటెడ్పదవులు, రేషన్ డీలర్లు, ఉపాధి హామి పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలలో బిజేపి కార్యకర్తలను విస్మరించినిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారన్నారు.. ముఖ్యంగా కూటమిలో నియోజకవర్గ స్థాయిలో సముచిత స్థానం కల్పించి రాజకీయ విషయాలల్లో బిజేపి పార్టీకిస్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరీ ముఖ్యంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజేపికి కోట కల్పించి తగిన న్యాయం జరిగేలా చూడాలనా న్నరు.ఇక నియోజకవర్గంలో బిజేపిని కూడా గుర్తించి అన్ని విషయాలల్లో తమను కూడా కలుపుకుని వెళ్లేలా చూడాలని డిమాండ్ చేసారు..ఈ విషయాలన్నీ రాష్ట్రస్థాయిలో పునరాలోచించి జిజేపి నాయకులకు, కార్యకర్తలకు సమ న్యాయం చేయాలన్నారు.. వీరితో పాటు అసెంబ్లీ కో కన్వీనర్ చిరుతపల్లి ఈరన్న,మండల అధ్యక్షులు గౌళ్ల వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న, నాగరాజు, సీనియర్ నాయకులు తిక్కయ్య, గుడికల్ రమేష్, బసవరాజు, తదితరులురాష్ట్ర అధ్యక్షులు పివిఎస్. మాధవ్ను కలిసారు..

# మహానంది కుటుంబానికి అండగా ఉంటాం

**- వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్రెడ్డి**
**- తక్షణ ఆర్థిక సాయం కింద రూ.20 వేలు అందజేత**



**మంత్రాలయం, జూలై30, ప్రభాతవార్త,** మంత్రాలయం మండలంలోని చిలకలడోణ గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త బోయ మహానంది(46) మంగళవారం రాత్రి హాలహర్వి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మార్గమధ్యలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకుని బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ప్రదీప్రెడ్డి తక్షణ ఆర్థిక సాయం కింద రూ.20 వేలను బాధితా కుటుంబ సభ్యులకు అందజేశారు.

# యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా.. నాగమధు యాదవ్

**: కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి గా పదోన్నతిని యామక ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ అధిష్టానం**

**కర్నూలు జూలై 30 ప్రభాతవార్త ప్రతినిధి:** యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నాగమధు యాదవ్ గారిని అధిష్టానం నియమించినది. బుధవారం ఢిల్లీ నుండి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ కేసీ వేణుగోపాల్ గారు జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాకు చెందిన నాగమధు యాదవ్ ను జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు. నాగమధు యాదవ్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా నాకు జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారని నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన అధిష్టానం పెద్దలు యువ నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారికి, ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే గారికి, ప్రధాన కార్యదర్శి శ్రీ కేసి వేణుగోపాల్ గారికి, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ గారికి యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లవురు గారికి, ఎపిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి గారికి ,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ యన్ రఘువీరా రెడ్డి గారికి, శ్రీ కొప్పుల రాజు గారికి, శ్రీ గిడుగురు రుద్రరాజు గారికి మరియు జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయి పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి ఢిల్లీ స్థాయిలో మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తానని నాగమధు యాదవ్ తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థి ఉద్యమ నేత ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు నుంచి యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నియామకం పొందిన సందర్భంగా నాగ మధు యాదవ్ గారికి కర్నూలు జిల్లా ఎన్ ఎస్ యు ఐ విభాగం అభినందనలు



తెలియజేయు చున్నదని గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు విద్యార్థి దశ నుంచి అనేక పోరాటాలు నిర్వహించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం చాలా అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాల నాయకులు శ్రీనివాస్, సాయి కుమార్ యాదవ్ ,ధోని రాజు, మహేష్, విజయ్, నూర్ భాషా, రవి సుబ్బయ్య, జంబులయ్య, నవీన్, ప్రకాష్, తదితరులు అభినందనలు తెలియజేశారు.

# మృతి చెందిన జవాన్కు సంతాపం

**చాగలమర్రి, జూలై 30, ప్రభాతవార్తః**



మండలంలోని పెద్ద ఒంగలి గ్రామానికి ఆర్మీ జవాన్ టి ఆశోక్ (25) గుండె పోటుతో మృతికి ఆళ్లగడ్డ టిడిపి నాయకులు భూమా జగత్ విఖ్యాత్రెడ్డి బుధవారం సంతాపం తెలిపారు. ఈసందర్భంగా జవాన్ మృతదేహంపై పూలమలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా మేం అండగా ఉంటామని ప్రభుత్వం మీకు అండగా ఉంటుంద న్నారు. ఆయన వెంట నంద్యాల జిల్లా బీసీ సెల్ స్పోక్పర్సన్ చల్లా నాగరాజు యాదవ్, ఓబయ్య, నాయకులు తదితరులున్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం -ఎమ్మెల్యే కేఈ

**పత్తికొండ,జూలై 30,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శ్యామ్కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని 20వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా శ్రీశ్రీశ్రీ బాట సవారమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు వివరిస్తూ భవిషత్లో చేపట్టే పథకాలు తెలుపు ప్రజల నుండి సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. టిడిపి యాప్లో స్వయంగా వారి సమస్యలను నమోదు చేశారు. తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కారించాలని అధికారులకు సూచించారు. ఆయన మాట్లాడుతు పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మెరుగైన వైద్యం అందేలా చూడడం వంటి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.